సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 3 జనవరి 2026 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 74
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం శుక్లపక్షం పౌర్ణమి సా.4.23, ఆరుద్ర సా.5.27, వర్జ్యం మ.3.33 నుంచి 4.59 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.7.44 నుంచి 8.33 వరకు

### లాభాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5 లో

- 85,700 పైన ముగిసిన సెన్సెక్స్, 26,300 దాటిన నిఫ్టీ
- పీఎస్‌యూ బ్యాంక్, ఆటో, మెటల్ షేర్లలో బలమైన కొనుగోళ్లు
- ఆల్-టైమ్ గరిష్ఠానికి చేరిన బ్యాంక్ నిఫ్టీ
- డాలర్‌తో పోలిస్తే 90 మార్కును దాటి బలహీనపడిన రూపాయి

# నీరు కాదు విషం పంపిణీ



6 లో

- ఇండోర్‌లో కలుషిత నీరు ఘటనపై స్పందించిన రాహుల్
- పేదలు ఎప్పుడు మరణించినా మోడీ మాత్రం మౌనంగానే ఉంటారని విమర్శలు

### దేశంలో పెరుగుతున్న వైట్ కాలర్
# ఉగ్రవాదం



6 లో

- దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విద్యావంతులు
- ఈ ధోరణి చాలా ఆందోళనకరమంటూ రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు

దేశంలో 'వైట్ కాలర్' ఉగ్రవాదం పెరుగుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అత్యంత విద్యావంతులైన కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.

# వాట్సాప్‌లో 'న్యాయ సేతు'

- సామాన్యుడి ముంగిట ఉచిత న్యాయ సేవలు
- ఇకపై కోర్టులు, లాయర్ల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా చర్యలు
- 'సులభ న్యాయం' అనే నినాదంతో ఈ - ప్లాట్‌ఫారమ్ రూపకల్పన
- ప్రారంభించిన కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్



6 లో

### నగరంలో ప్రాజెక్టులన్నీ
# నిజాంలవే

- అవే ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి
- గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదు
- ప్రపంచ దేశాలతో పోటీపడేలా నగరాన్ని తీర్చిదిద్దిన నిజాంలు
- వారు చేసిన అభివృద్ధిని కనుమరుగు చేసిన గత పాలకులు
- నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు
- ఇలా కలుషితం చేయడంతో నల్లగొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని పరిస్థితి
- ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి
- అందుకే మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం
- ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం
- మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో సీఎం రేవంత్

నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు.



2 లో

### సామాజిక న్యాయానికి ప్రభుత్వం
# కట్టుబడి ఉంది

- బలహీన వర్గాలకు సముచిత న్యాయం జరిగేలా మా కార్యాచరణ
- బీసీలకు పార్టీలో ,ప్రభుత్వ పదవులలో తగిన ప్రాధాన్యత
- సమగ్రమైన ప్రణాళికతో కొత్త కార్పొరేషన్లకు శాశ్వత సిబ్బందిని నియమిస్తాం
- శాసన మండలిలో మంత్రి పొన్నం ప్రభాకర్

కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొన్నం సమాధానం ఇచ్చారు. బలహీన వర్గాల సంక్షేమంపై గత 10 సంవత్సరాల్లో ఏనాడు ప్రశ్నించలేదు. 13 కార్పొరేషన్ లు ఉండేవి.. తరువాత 8 కార్పొరేషన్లు ,ఒక ఈబీసీ బోర్డు ఏర్పాటు చేశాం. స్థలాల సేకరణ చేశాం.. వాటి అభివృద్ధికి నిధులు కేటాయించలేదు



2 లో

### నదీజలాల
# వివాదాలకు చెక్

- తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పరిష్కారానికి కమిటీ
- కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో ఏర్పాటు
- సభ్యులుగా రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ఉన్నతాధికారులు
- కృష్ణా, గోదావరి బోర్డుల చైర్మన్లు

తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర?యం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేత ృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు.




2 లో

### మెరుగైన సేవల కోసమే
# గ్రేటర్ విలీనం

- ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర్ణయించలేదు
- నగరంలో 360 డిగ్రీలు కవర్ చేసేలా మెట్రో విస్తరణ
- మంత్రి శ్రీధర్ బాబు

మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్ఠం చేసే దిశగా ముందుకు వెళు _్నామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ్ఎంసీ చట్టసవరణ బిల్లుపై చర్చలో శ్రీధర్ బాబు మాట్లాడారు. జీహెచ్ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర?యించలేదని చెప్పారు.



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### క్రిమిలేయర్
# ఎత్తివేయాలి



2 లో

- బీసీలకే ఎందుకు ఈ నిబంధనలు
- బీసీల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న దీనిని తొలగించాలి
- డిమాండ్ల సాధనకై జనవరి 8న విజయవాడలో రెండు రాష్ట్రాల బీసీ ఉద్యోగుల బహిరంగ సభ

### త్వరగా పెండింగ్ బిల్లులు
# క్లియర్ చేస్తాం



- ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మెడికల్, సప్లమెంటరీ శాలరీ పెండింగ్ బిల్స్ మొత్తం క్లియర్ చేశాం
- ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవి విరమణ వయసు పెంచింది
- శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

వివరాలు-2లో

### యూరియా సమృద్ధిగా
# ఉంది



2 లో

- డిసెంబర్ 31 నాటికే 4.04 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు సరఫరా
- మండలి ప్రశ్నోత్తరాలలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానం

# నగరంలో నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే..

● అవే ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి ● గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదు
● ప్రపంచ దేశాలతో పోటీపడేలా నగరాన్ని తీర్చిదిద్దిన నిజాంలు ● వారు చేసిన అభివృద్ధిని కనుమరుగు చేసిన గత పాలకులు
● నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు ● ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని పరిస్థితి ● ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి ● అందుకే మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం ● ఏడాదంతా నదిలో నీళ్లు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం ● మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః నిజాంలు నిర్మించిన ప్రాజెక్టులే హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో జలవనరులను కాపాడుకొనే ప్రయత్నాలు జరగలేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో సీఎం మాట్లాడారు.గతంలో జల వనరులను కలుషితం చేశారు. కబ్జాలతో ఫాంహౌస్‌లు నిర్మించారు. వాటి డ్రైనేజీలను జంట జలాశయాలకు కలిపారు. నిందితులపై ఉక్కుపాదం మోపాం. డ్రైనేజీలను కూలగొట్టాం. కాకతీయుల నుంచి నిజాం వరకు నదీ పరివాహకంలోనే ప్రాజెక్టులు చేపట్టారు. వరద ముంపు నుంచి నగరాన్ని రక్షించేందుకు 1922 నాటికి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ ప్రాజెక్టులు చేపట్టారు. ప్రపంచ దేశాలతో హైదరాబాద్ పోటీపడేలా నగరాన్ని నిజాంలు తీర్చిదిద్దారు. వారు చేసిన అభివృద్ధిని గత పాలకులు కనుమరుగు చేశారు. నదులను కలుషితం చేసి నివాసయోగ్యం కాని ప్రాంతాలుగా మార్చారు. నగరంలోని మురుగుకాల్వలను మూసీకి కలిపారు. ఇలా కలుషితం చేయడంతో నల్గొండ జిల్లాలోని మూసీ పరివాహక ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొంది. ఆ పరిస్థితి నుంచి కాపాడాలని వేలాది మంది విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో మూసీ సుందరీకరణపై అధ్యయనం చేశాం. ఏడాదంతా నదిలో నీళు ప్రవహించేలా ప్రణాళికలు రూపొందించాం. మూసీ ప్రక్షాళనకు కన్సల్టెంట్ కోసం గ్లోబల్ టెండర్లు పిలిచాం. 3 సంస్థలు జాయింట్ వెంచర్ కింద మూసీ పునరుద్ధరణ పనులు చేపట్టాయి. గోదావరి నుంచి 20 టీఎంసీల నీరు నగరానికి తరలించాలనే ప్రణాళిక ఉంది. ప్రజల దాహార్తిని తీర్చేందుకు 15 టీఎంసీలు, గండిపేటకు మరో 5 టీఎంసీలు తరలించేలా ఆలోచిస్తున్నాం. నదీ పరివాహక ప్రాంతాల్లో సుందరీకరణపై లండన్, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో అధ్యయనం చేశాం. ప్రపంచస్థాయి నగరాల్లో నదీ పరివాహక ప్రాంతాలను కాపాడుకొని వ్యాపార కేంద్రాలుగా మార్చారు. ఆర్థికవ్యవస్థ బలోపేతానికి ఆయా దేశాలు పోటీపడుతున్నాయి. గుజరాత్‌లో సబర్మతి నది అభివృద్ధి కోసం 60వేల కుటుంబాలను తరలించారు. యూపీలో గంగా నదిని ప్రక్షాళన చేసి రివర్‌ఫ్రంట్ ఏర్పాటు చేశారు. ఆ అభివృద్ధిని భాజపా ఎన్నికల అజెండాగా మార్చారు. ఆయా రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళనను వ్యతిరేకించడం లేదు" అని రేవంత్ వివరించారు.

**సభ ముందుకు పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్టసవరణ బిల్లు**

పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్టసవరణ బిల్లును మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టారు. మోటార్ వాహనాల చట్ట సవరణ బిల్లును కూడా సభ ముందుకు ఆయన తీసుకొచ్చారు. మరో మంత్రి దామోదర రాజనర్సింహ.. తెలంగాణ ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టారు

# నదీ జలాల వివాదాలకు చెక్



● తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పరిష్కారానికి కమిటి ● కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో ఏర్పాటు
● సభ్యులుగా రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ఉన్నతాధికారులు ● కృష్ణా, గోదావరి బోర్డుల చైర్మన్లు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర?యం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేత ృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు క ృషా? నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు , చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, మరియు చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేత ృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. క ృషా? జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన క ృషా? జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర?యాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, క ృషా? నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు

# ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంది

● బలహీన వర్గాలకు సముచిత న్యాయం జరిగేలా మా కార్యాచరణ ● బీసీలకు పార్టీలో ,ప్రభుత్వ పదవులలో తగిన ప్రాధాన్యత
● సమగ్రమైన ప్రణాళికతో కొత్త కార్పొరేషన్లకు శాశ్వత సిబ్బందిని నియమిస్తాం ● శాసన మండలిలో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి పొన్నం సమాధానం ఇచ్చారు. బలహీన వర్గాల సంక్షేమంపై గత 10 సంవత్సరాల్లో ఏనాడు ప్రశ్నించలేదు. 13 కార్పొరేషన్ లు ఉండేవి.. తరువాత 8 కార్పొరేషన్లు ,ఒక ఈబీసీ బోర్డు ఏర్పాటు చేశాం. స్థలాల సేకరణ చేశాం.. వాటి అభివ ృద్ధికి నిధులు కేటాయించలేదు. నిధులు పేపర్ కే తప్ప గతంలో ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదు. గొల్ల కురుమ భవన్ కు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం తన సొంత నిధులతో ఆ భవనాన్ని నిర్మించారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత బలహీనవర్గాల మంత్రి గా అన్ని కుల సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నాం..

కొంత ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ , ఎడ్యుకేషన్,స్కిల్స్ డెవలపమేంట్ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. బలహీన వర్గాలకు సముచిత న్యాయం జరిగేలా మా కార్యాచరణ ఉంది. పార్టీ పదవులు ,ప్రభుత్వ పదవులలో బలహీన వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నాం. సమగ్రమైన ప్రణాళిక తో కొత్త కార్పొరేషన్లకు శాశ్వత సిబ్బందిని నియమిస్తాం. ధోభీ, కుమ్మరి ప్రత్యేక ప్రణాళికలు తీసుకుంటున్నాం. గీత కార్పొరేషన్ కాటమయ్య రక్షణ కవచాలు ఇస్తున్నాం. బలహీన వర్గాల శాఖ మంత్రి గా సామాజిక న్యాయం జరగడానికి రాజకీయాలు అతీతంగా పని చేస్తాం అని మంత్రి చెప్పారు. అలాగే 42 భవనాలకు స్థలాలు ఇచ్చారు కానీ దాని అభివ ృద్ధి చేయడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది అన్నారు. మూడు భవనాలు పని ప్రారంభం అయి మధ్యలో ఉన్నాయి. కులాలకు సంబంధించిన ప్రతినిధులు ఆ స్థలాలు ప్రైవేట్ వ్యక్తుల చేతులకు పోకుండా కాపాడుకోవాలి. కురుమ భవనం పూర్తయిన ఎడ్యుకేషన్ ఇన్స్టూట్ ఇతర హాస్టల్ అవసరాలకు వాడాలని వారికే విబేధాలు వచ్చాయి. ఆత్మగౌరవ భవనాలకు సంబంధించి త్వరలోనే నిర?యం తీసుకుంటాం. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి చాంపియన్. బీసీ ప్రజా ప్రతినిధుల తో శాసన సభ సమావేశాల్లోపు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం. బీసీ సబ్ ప్లాన్ పై గత సంవత్సరం ప్రారంభించాలనుకున్నాము.. ఆ నిధులు వాడతాం. బలహీన వర్గాల విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇటీవల జరిగిన సర్వే లో అభివ ృద్ధి చెందిన కుటుంబాల నివేదిక పరిశీలిస్తే ఏ కుటుంబంలో అయితే ఉన్నత చదువులు ఉన్నాయో వారే అభివ ృద్ధి చెందారు. బలహీన వర్గాల అభివ ృద్ధికి సమగ్ర ప్రణాళిక తో ముందుకు పోతామని మంత్రి పొన్నం పేర్కొన్నారు.



# ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

● సాధ్యమైనంత త్వరగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం ● మెడికల్, సప్లమెంటరీ శాలరీ పెండింగ్ బిల్స్ మొత్తం క్లియర్ చేశాం
● ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచింది
● శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉద్యోగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది, గాడి తప్పిన ఆర్థిక విధానాన్ని దారిలో పెడుతున్నాం సాధ్యమైనది త్వరగా ఉద్యోగుల పెండింగ్ బిల్స్ క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఉదయం శాసన పరిషత్తులో సభ్యులు ఏవీఎన్ రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం సవివరంగా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు వివిధ అవసరాల కోసం తీసుకున్న ఈఎంఐలకు ప్రతినెలా మొదటి తేదీన చెల్లించకపోతే బ్యాంకులు వారి ఖాతాలు డిఫాల్ట్ జాబితాలో చేరుస్తాయి. గత ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు 18 వ తారీఖున కూడా జీతాలు ఇచ్చిన పరిస్థితి ఉంది. దాంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మా ప్రభుత్వం వచ్చాక ఆలోచన చేసి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపాము. ఉద్యోగులు మాలో భాగస్వాములుగా భావించి మేము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతినెలా ఒకటవ తేదీన ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నాం అన్నారు. ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకు ఉద్యోగుల ప్రయోజనాలు చెల్లించకుండా రిటైర్మెంట్ వయోపరిమితిని మూడు సంవత్సరాలకు గత ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం అన్నారు. ఆనాటి ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయోపరిమితి పెంచకపోయి ఉంటే వాస్తవంగా 2021 నుంచి 2023 మధ్య సంవత్సరాల్లో 26,854 మంది పదవి విరమణ పొందాలి కానీ ఓయోపరిమితి పెంపుతో కేవలం 6,354 మంది మాత్రమే రిటైర్ అయ్యారని ఆర్థిక భారాన్ని వాయిదా వేసేందుకే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుందని డిప్యూటీ సీఎం అన్నారు. ఆనాడు వాస్తవాలు తెలియక కొంతమంది పాలాభిషేకాలు చేశారని అన్నారు.

2023 డిసెంబర్ నాటికి గత ప్రభుత్వం మాకు వివిధ రకాల బకాయిల కింద 43,154 కోట్లు బిల్స్ పెండింగ్ లో పెట్టి వెళ్లిపోయిందని తెలిపారు. ఇందులో కేవలం ఉద్యోగుల బకాయిలే 4,575 కోట్లు ఉన్నాయి ఈ విషయాన్ని ఆర్థిక శ్వేత పత్రంలో సైతం వివరించామని డిప్యూటీ సీఎం తెలిపారు.

మా ప్రభుత్వం వచ్చాక పెన్షన్ బెనిఫిట్స్ 1,752 కోట్ల రూపాయలు చెల్లించాము ఉద్యోగుల పెండింగ్ బిల్లులు 6,244 కోట్లు ఉన్నాయి ప్రాధాన్యత క్రమంలో ప్రతినెల ఇబ్బంది లేకుండా చెల్లిస్తూ వెళ్తున్నామని తెలిపారు. ప్రతినెల అదనంగా ఉద్యోగుల బకాయిలను క్లియర్ చేసేందుకు 700 కోట్లకు తక్కువ కాకుండా విడుదల చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వం కనీసం ఒకటవ తేదీన జీతాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు సకాలంలో చెల్లింపులు చేయలేక విష వలయంలో చిక్కుకొనిపోయారని మేము రాగానే వారితో మాట్లాడి ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రతి నెల మొదటి తేదీనే వేతనాలు చెల్లించాలని విధానపరమైన నిర?యం తీసుకొని ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా చెల్లిస్తున్నాం, మెడికల్ బిల్లులు పెండింగ్ లో పెట్టడం అమానవీయ అంశంగా మా ప్రభుత్వం భావించి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న 200 కోట్ల పైన మెడికల్ బిల్లులు మొత్తాన్ని క్లియర్ చేశాం, ఇకనుంచి ఏ నెలకు ఆ నెల మెడికల్ బిల్లులు క్లియర్ చేస్తామని తెలిపారు. ఇక సప్లిమెంటరీ శాలరీ ల విషయానికొస్తే 560 కోట్లు బకాయిలు మొత్తం క్లియర్ చేశాం ఇకనుంచి సప్లమెంటరీ శాలరీ బకాయిలు ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తామని డిపిడి సీఎం తెలిపారు.

ఉద్యోగులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ ఆరోగ్య సంక్షేమాన్ని ద ృష్టిలో పెట్టుకొని వారికి కావాల్సిన హెల్త్ స్కీమును వారే డిజైన్ చేసుకొని రావాలని చెప్పాం, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల్లో ప్రతి నెలా టెన్షన్ గా మొదటి తేదీన జీతాలు చెల్లించడం కూడా గొప్ప విషయమే అని డిప్యూటీ సీఎం తెలిపారు. మొదటి తేదీ నా జీతాలు ఇవ్వకపోతే ఉద్యోగులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీల కోసం వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందని తెలిపారు.

# రాష్ట్రంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి

● డిసెంబర్ 31 నాటికే 4.04 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు సరఫరా
● మండలి ప్రశ్నోత్తరాలలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో యూరియా నిల్వలు సమ ృద్ధిగా ఉన్నాయని, డిసెంబర్ 31 నాటికే 4.04 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు సరఫరా చేశామని మంత్రి తుమ్మల అన్నారు. మండలి ప్రశ్నోత్తరాలలో సభ్యుల ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానం ఇచ్చారు. యాసంగి సీజన్‌లో 2018%--%19 సంవత్సరంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు మొత్తం 2.57 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. -2019%--%20 సంవత్సరంలో అక్టోబర్%--%డిసెంబర్ కాలంలో మొత్తం 2.42 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు నమోదయ్యాయి. 2020%--%21 సంవత్సరంలో యాసంగిలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు కేవలం 1.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు మాత్రమే జరిగాయి. 2021%--%22 సంవత్సరంలో యాసంగి సీజన్‌లో డిసెంబర్ నాటికి 1.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. 2022%--%23 సంవత్సరంలో అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో కలిపి మొత్తం 2.63 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి.

-2023%--%24 సంవత్సరంలో యాసంగి సీజన్‌లో డిసెంబర్ నాటికి 2.17 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు నమోదయ్యాయి.

-2024%--%25 సంవత్సరంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు మొత్తం 3.04 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి.

-ప్రస్తుత 2025%--%26 యాసంగి సీజన్‌లో అక్టోబర్ నుంచి డిసెంబర్ 31 వరకు మొత్తం 4.04 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి, ఇది గత 8 సంవత్సరాల్లో అత్యధికం. యాసంగిలో డిసెంబర్ వరకు కేంద్ర కేటాయింపులు 5.60 లక్షల మెట్రిక్ టన్నులకు గాను, ఇప్పటికే 5.78 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను తెప్పించుకోగలిగాము. రైతులకు అవసరమున్నంతమేర యూరియా సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధం. రాష్ట్రంలో ఉన్న 12000 సెంటర్లలో, ఎక్కడో 2,3 సెంటర్లలో ఉన్న వరసలను చూపి రాజకీయ పబ్బం గడపాలని అనుకుంటున్నారు. ఆత ృతతో రైతులు అక్కడక్కడ షాప్ ల ముందూ నిల్చున్న సందర్భములను చూపి యూరియా కొరత అని ప్రచారం చేసి మీ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని అనుకుంటే రైతులు క్షమించరు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న క్యూల సంగతి, ఆ క్యూలలో రైతులు మరణించిన సందర్భాలే గురించి నేను మాట్లాడదల్చుకోలేదు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కపాస్ కిసాన్ యాప్ రాష్ట్రంలో కూడా అమలు చేసాము. -ఆ యాప్ ను ఉపయోగించిన పత్తి రైతులలో సన్న, చిన్నకారు రైతులే ఎక్కువ. వారు కూడా ఈ యాప్ ని వినియోగించి పత్తి అమ్మకాలు చేస్తున్నారు. ఈ యాప్ ఆధారంగా యూరియా యాప్ ను రాష్ట్రంలో 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగాచేపట్టడం జరిగింది. యాప్ మీద కూడా లేని పోని అపోహలు, గందరగోళం స ృష్టించే ప్రయత్నాలు చేయడం దురద ృష్టం. ఈ యాప్ ను తీసుకొచ్చే ముందు రైతులందరికీ అవగాహన కల్పించాం. ప్రతీ రిటైల్ అవుట్ లెట్ దగ్గర ఒక వాలంటీర్ ను ఉంచడం జరిగింది. ఈ యాప్ ప్రయోగాత్మక దశలో ఏర్పడుతున్న సాంకేతిక సమస్యలన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరించాం. కౌలు రైతులకు, పట్టాలు లేని రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకొన్నాం. నేను స్వయంగా రైతు వేదికల ద్వారా ఆయా జిల్లాల రైతులతో మాట్లాడితే వారు సంత ృప్తి వ్యక్తం చేశారు. యాప్ ద్వారా డిసెంబర్ 20వ తేదీ నుండి ఇప్పటివరకు 1.18 లక్షల మంది రైతులు 3.36 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేశారు అని తెలిపారు.





# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్ విలీనం

● ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర్ణయించలేదు
● నగరంలో 360 డిగ్రీలు కవర్ చేసేలా మెట్రో విస్తరణ
● మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: మున్సిపల్ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీలో పురపాలక, జీహెచ్‌ఎంసీ చట్టసవరణ బిల్లుపై చర్చలో శ్రీధర్ బాబు మాట్లాడారు. జీహెచ్‌ఎంసీలో పౌరులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. హైదరాబాద్‌ను మళ్లీ ఎన్ని కార్పొరేషన్లుగా విభజిస్తామో ఇంకా నిర?యించలేదని చెప్పారు. "ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే గ్రేటర్ విలీనం. మూసీ విషయంలో సీఎం ఎవరి పేర్లు ప్రస్తావించలేదు. పేర్లు ప్రస్తావించనప్పుడు భారత రాష్ట్ర సమితి సభ్యులు ఎందుకు స్పందిస్తున్నారు. మూసీ విషయంలో సభ్యుల సూచనలు స్వీకరిస్తామని సీఎం చెప్పారు. గ్రేటర్‌ను ఎన్ని కార్పొరేషన్లుగా విభజించాలో అందరి అభిప్రాయాలు తీసుకుని ముందుకెళ్తాం. గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రాథమికంగా అనుకుంటున్నాం. ప్రస్తుతం హైదరాబాద్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 174 పాయింట్లు ఉంది. నగరంలో గాలి నాణ్యత మున్ముందు మరింత పడిపోకూడదని భావిస్తున్నాం. కాలుష్యం మరింత పెరిగిపోకూడదనే.. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించే ప్రక్రియ చేపట్టాం. హైదరాబాద్‌ను 360 డిగ్రీలు కవర్ చేసేలా.. మెట్రో విస్తరణ చేపట్టాలని నిర?యించాం. అనుమతులు, నిర్వహణలో సమస్యలు రావొద్దనే మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేస్తోంది. హైదరాబాద్‌లో మున్ముందు మొత్తం ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే తిరిగేలా చూస్తాం" అని మంత్రి వెల్లడించారు. 'జీహెచ్‌ఎంసీలో వార్డుల సమస్య ఉంటే పరిష్కరిస్తాం. ఇప్పటికే 8 మంది జోనల్ కమిషనర్లను నియమించాం. హైదరాబాద్ పరిపాలన కోసం ప్రత్యేకంగా ఇద్దరు ఐఏఎస్ అధికారులను నియమించాం. గత ప్రభుత్వం సిబ్బందిని నియమించకుండానే జిల్లాలను 33కి పెంచింది. 33 కలెక్టరేట్‌లను నిర్మించింది కానీ.. వాటిలో సిబ్బంది లేరు. ఈ ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ద్వారా కలెక్టరేట్లలో సిబ్బందిని నియమించాం. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచింది. ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు ఉంటే.. అది కూడా తొలగించారు" అని శ్రీధర్ బాబు అన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టిని సత్కరించిన ఎస్‌టిఎఫ్ శాఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ విద్యాభివ ృద్ధి కార్యక్రమాలకు ఎస్ టి ఎఫ్ రాష్ట్ర శాఖ అభినందనలు వ్యక్తం చేసింది. శుక్రవారం ప్రజా భవన్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు. పోచయ్య గార్లు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం విద్యారంగ బలోపేతం కోసం చేపడుతున్న పలు కీలక కార్యక్రమాలకు ఎస్ టి ఎఫ్ రాష్ట్ర శాఖ అభినందనలు తెలిపింది. ముఖ్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు, విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా స్కావెంజర్ల నియామకం, విద్యార్థుల మెస్ చార్జీల పెంపు, ఉపకార వేతనాలను సకాలంలో చెల్లించడం వంటి నిర?యాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తాయని ఎస్ టి ఎఫ్ నాయకత్వం అభిప్రాయపడింది. అదేవిధంగా గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.317లోని లోపాలను సరిదిద్దుతూ జీవో నం.190ను జారీ చేసినందుకు ఉప ముఖ్యమంత్రి కి ఎస్ టి ఎఫ్ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపింది. పెండింగ్‌లో ఉన్న 317 ఉపాధ్యాయుల డిప్యుటేషన్ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా కోరగా, ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు. పోచయ్య, ఎస్ టి ఎఫ్ నాయకులు నాగేశ్వరరావు, రత్నమాల, మహేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల విలీనం ఓకే

● పరిపాలనా సామర్థ్యం సరిచూసుకోవాలి
● సిపిఐ ఎమ్మెల్సీ కూనంనేని సాంబశివరావు



తెలంగాణ బ్యూరో్ప్రతినిది: మున్సిపాలిటీల విలీనంతో హైదరాబాద్.. అతిపెద్ద నగరంగా అభివ ృద్ధి చెందడం సంతోషంగా ఉందని సీపీఐ ఎమ్మెల్సీ కూనంనేని సాంబశివరావు అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. వికేంద్రీకరణలో జాగ్రత్త వహించాలని, పరిపాలన సామర్థ్యాన్ని సరిచూసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రపంచ మహానగరంగా మారాలని గొప్పలకు పోతే తిప్పలు తప్పవన్నారు. మౌలిక సమస్యలు ఎలా పరిష్కరించాలన్న దానిపై ఆలోచన చేయాలని చెప్పారు. వర్షాకాలంలో చిన్న వర్షాలకే హైదరాబాద్‌లో ట్రాఫిక్‌జామ్ అవుతుందన్నారు. జిల్లాలు మహానగరంలో విలీనం అవుతున్నాయని, ప్రపంచంలో ఉన్న సౌకర్యాలు కల్పించే అవకాశముందని చెప్పారు. దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. కాలుష్య, డ్రైనేజీ, రోడ్డు వంటి అంశాలపై మేధావులతో చర్చించాలని చెప్పారు.




# సమగ్ర ప్రణాళికలతో అభివృద్ధి

● నగరానికి తగ్గట్టు మౌలిక సదుపాయాల కల్పన ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్ బృహత్ నగరంగా ఆవిర్భవించిన నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ కు అనుగుణంగా మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు సీఎం శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందనీ జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ నిధులు రూ.6 కోట్లతో హుస్సేన్ సాగర్ సర్ ప్లస్ నాలా మీదుగా నూతనంగా నిర్మించిన చిక్కడపల్లి %--% దోమల గూడ లింక్ బ్రిడ్జి ను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తో కలిసి జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే ముఠా గోపాల్ , డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి,కమిషనర్ ఆర్ వి కర?న్, అదనపు కమిషనర్ రఘు ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, స్థానిక కార్పొరేటర్ లు, ఎస్ఈ మోహన్ రెడ్డి , ఈఈ రోహిణి, డిఈఈ రేణుక, ఏఈఈ ప్రశాంత్ లు పాల్గొన్నారు. బ్రిడ్జి ప్రారంభించిన అనంతరం జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... ఓఆర్ఆర్ లోపల, ఓఆర్ఆర్ ను అనుకుని ఉన్న పురపాలికల విలీనంతో విస్తీర?ం, జనాభా పరంగా గ్రేటర్ హైదరాబాద్ నగరం దేశంలోనే అతిపెద్ద నగరం గా అవతరించిందని అన్నారు.

అతి పెద్ద నగరంలో జనాభాకు తగ్గట్టు రోడ్లు,డ్రైన్ లు, వీధి దీపాలు, పార్క్ లు ఇతరత్రా మౌలిక సదుపాయాలు అభివృద్ధి కి సీఎం సమగ్ర ప్రణాళికలతో ముందుకుసాగుతున్నారని తెలిపారు. జిలా ఇంచార్జీ మంత్రిగా , స్థానిక ప్రజా ప్రతినిధులందరినీ సమన్వయం చేసుకుంటూ నగర ప్రజలకు మెరుగైన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రాష్ట్ర స్టేట్ హెడ్ క్వార్టర్ గా, క్యూర్ లోపలి ప్రాంతంగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్ ను ప్రత్యేక ప్రాధాన్యతన నిస్తూ అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

తప్పనున్న "దూర" బాధలు హుస్సేన్ సాగర్ నాలాపై జీహెచ్ఎంసీ నిధులు రూ.6 కోట్లతో లింకు బ్రిడ్జినీ నిర్మించిన చిక్కడపల్లి దోమల గూడ లింక్ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో చిక్కడపల్లి నుంచి అశోక్ నగర్ దోమలగూడ వైపు గతానికేంటే సగం తక్కువ సమయంలోనే లిబర్టీ, జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్, సచివాలయంకు వచ్చే వీలుకలుగుతుంది. దూర బాధలు తప్పనున్నాయి. బ్రిడ్జిని అందుబాటులోకి తేవడం పట్ల నాలా ఇరుపక్కల కాలనీల ప్రజల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీకి కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు
# సర్కార్ నయా ప్లాన్

● రోడ్డు భద్రతపై విద్యార్థులకు, ప్రతి పౌరునికి అవగాహన కల్పిస్తున్నాం
● ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు
● మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ మోటారు వాహనాల పన్ను సవరణ చట్టంపై తెలంగాణ శాసనసభలో చర్చ జరిగింది. దీనిపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణ డీజీపీ మీడియా సమావేశంలో ఒక ప్రకటన చేశారని.. మరణాలు ఎక్కువగా రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్నాయని తెలిపారన్నారు. జనవరి 1 నుంచి జనవరి 31 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. తాము రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తామని విద్యార్థులు వారి తల్లిదండ్రులతో అఫిడవిట్ తీసుకురావాలని చెప్పారు. ఇందు కోసం విద్యా శాఖ, సంక్షేమ శాఖ పాఠశాలలు పాల్గొనేలా చర్యలు తీసుకున్నామన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులకు, ప్రతి పౌరునికి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. యూనిసెఫ్ సహకారంతో స్కూల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహితంగా మార్చడానికి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వెయ్యి మంది రవాణా శాఖ అధికారులు ఉంటే.. కోటి 80 లక్షల వాహనాలు ఉన్నాయని.. ప్రతీ ఒక్క వాహనాలు చెక్ చేయడం కుదరదని తెలిపారు. ఎవరికి వారు స్వయంగా వాహనాల ఫిట్నెస్ చూసుకోవాలని.. రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. వికారాబాద్ బస్సు ప్రమాదంలో ఎవరో చేసిన తప్పిదానికి అమాయకులు చనిపోయారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ విద్యార్థులు, ఇతర పాఠశాలలు రోడ్ సేఫ్టీపై కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు అందరూ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బ్లాక్ స్పాట్లను నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అతి వేగానికి, స్పీడ్ కట్టడికి కెమరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రోడ్ సేఫ్టీపై ప్రతీ ఒక్కరూ, అన్ని విభాగాల అధికారులు భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం పొర్కొన్నారు.

## గృహ జ్యోతి పథకం ద్వారా
# 52.82 లక్షల మంది లబ్ధి

● లబ్ధిదారుల పక్షాన ప్రభుత్వం 3,593 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లించింది
● శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. శాసనమండలిలో సభ్యురాలు విజయశాంతి ప్రశ్నకు సమాధానం గా ఆయన వివరణ ఇచ్చారు. రాష్ట్రంలో ఇప్పటివరకు గృహ జ్యోతి లబ్ధిదారుల సంఖ్య 52, 82, 498 లక్షల మంది కాగా వీరి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 3,593.17 కోట్ల రూపాయలు విద్యుత్ సంస్థలకు చెల్లించిందని డిప్యూటీ సీఎం వివరించారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో గృహ జ్యోతి లబ్ధిదారుల సంఖ్య 25,35,560 లక్షల మంది కాగా ఎన్పీడీసీఎల్ పరిధిలో 27,46,938 లక్షల మంది ఉన్నారు అని తెలిపారు. ఈ పథకం ద్వారా 52 ,82 ,498 లక్షల కుటుంబాలకు 3,593.17 కోట్లు బాగా అవడం మూలంగా వారు సామాజికంగా, ఆరోగ్యకరంగా, ఆర్థికంగా ఎదిగేందుకు పిల్లలను మంచి చదువులు చదివించుకునేందుకు ఈ పథకం ఉపయోగపడిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలపై మంత్రి అడ్లూరి క్లారిటీ..!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి :: మున్సిపల్ ఎన్నికలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెలాఖరు కల్లా మున్సిపాలిటీల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇవాళ(శుక్రవారం) అసెంబ్లీ మీడియా పాయింట్లో చిట్చాట్ చేశారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ నేతల వ్యవహార శైలి చూస్తున్నామని.. వారి పంతం నెగ్గించుకోవడానికి ఏమైనా చేస్తారని విమర్శించారు. బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడే ముఖం బీఆర్ఎస్ నేతలకు లేదని ఎద్దేవా చేశారు. తమ తప్పు ఉంటే అసెంబ్లీలో నిరూపించాలని సవాల్ విసిరారు. మూసీ అంశంలో బీఆర్ఎస్ నేతలే రన్నింగ్ కామెంటరీ చేశారని ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభావం కోల్పోయిందని.. ఉనికి కాపాడుకోవడానికి ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

నరేగా పథకంపై, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడలేక బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. పేదవారి పథకం గురించి బీఆర్ఎస్ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సోషల్ వెలోఆరే హాస్టళ్ల విద్యార్థులకు వేడి నీటిని అందించడానికి సోలార్ పవర్ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఇందుకోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో కనీసం గౌరవం ఇవ్వలేదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్

**డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు కీలక నేత**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: మావోయిస్టు పార్టీకి మరో ఎదరుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టు నేతల పోలీసుల ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. పలువురు కీలక నేతలు ఎన్కౌంటర్లో మరణించడం, పార్టీ బలహీనపడటం, ఆరోగ్య సమస్యలు ఇతరత్రా కారణాలతో గత సంవత్సరం వందల్లో మావోయిస్టులు పోలీసుల ఎదుట సరెండర్ అయ్యారు. ఇది మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బే అని చెప్పుకోవచ్చు. తాజాగా మరోసారి మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. మరో కీలక నేత పోలీసుల ముందు లొంగిపోయారు. శుక్రవారం మావోయిస్టు ముఖ్య నేత బర్సే దేవా.. డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయారు. దేవా మావోయిస్టు పార్టీ గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్గా పనిచేస్తున్నారు. మావో అధినేత హిడ్మా ఎన్కౌంటర్ తర్వాత మావోయిస్టు పార్టీ సాయిధ బలగాల వ్యవహారాలను బర్సే దేవా చూస్తున్నారు. హిడ్మా, బర్సే దేవా ఒకే గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. మావోయిస్టు పార్టీకి ఆయుధాల సరఫరాలో దేవా అత్యంత కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు డీజీపీ ముందు దేవా లొంగిపోగా... అతడి నుంచి మౌంటెన్ ఎల్ఎంజీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేవాతో పాటు మిల్ట్రీ ఆపరేషన్ సభ్యులు కూడా సరెండర్ అయ్యారు. రేపు (శనివారం) బర్సే దేవాను మీడియా ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. దేవా లొంగిపోవడం, తదితర వివరాలను డీజీపీ మీడియా సమావశంలో చెప్పనున్నట్లు తెలుస్తోంది.

## మరోసారి హరీష్ టార్గెట్

● తప్పులు చేసిన వారు అసెంబ్లీలో ఏం మాట్లాడతారంటూ సెటైర్లు
● మోసం చేసిన వ్యక్తికే బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి ఇస్తే ఎలా?
● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మరోసారి హరీష్రావును టార్గెట్ చేసింది ఎమ్మెల్సీ కవిత. తప్పులు చేసిన వారు అసెంబ్లీలో ఏం మాట్లాడతారంటూ సెటైర్లు వేసింది. ప్యాకేజీలు అమ్ముకున్న ట్రబుల్, బబుల్ షూటర్ ఏం చెబుతారు?.. మోసం చేసిన వ్యక్తికే బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి ఇస్తే ఎలా? అని ప్రశ్నించింది. బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయంగా జాగృతినే నిలుస్తుంది.. నీళ్ల గురించి కేసీఆర్ కంటే రేవంత్కి ఎక్కువ తెలుసా? హరీష్కు ఎక్కువ తెలుసా.? అని అడిగింది. అసెంబ్లీలో మ్యాచ్ ఫిక్సింగ్ నడుస్తోంది.. అటు సీఎం, ఇటు బబుల్ షూటర్ ఉంటారు.. బబుల్ షూటర్ లేని బీఆర్ఎస్ పార్టీ బాగుపడుతుంది అని కవిత తెలిపింది. ఇక, 2006 నుంచి 2014 వరకు జాగృతి పేరుతో పని చేశాను అని కవిత వెల్లడించింది. మిగతా నాయకులు కేసీఆర్ చెప్పినట్లు పని చేశారు.. బండి నడిపేది ఒకరు, నేనే బండి నడుపుతున్నాను అని ఫీల్ అవుతున్నారు.. హరీష్ రావు నల్లికుంట్ల మనిషి.. ఏదైనా ఉంటే స్ట్రెయిట్ ఫార్వార్డ్ గా ఉండాలి.. నా వ్యాఖ్యలపై హరీశ్ పై పదే పదే వ్యాఖ్యలు చేసినా కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదో ఆయన్నే అడగాలే అని చెప్పుకొచ్చింది. ఇక, నేను రాజీనామా చేసి నాలుగు నెలలు అవుతుంది అని కవిత పేర్కొనింది. చివరిగా నాకు ఫ్లోర్ లో మాట్లాడే అవకాశం ఇవ్వాలని చైర్మన్ ను కోరా.. ఈ నెల 5వ తేదీ సభలో మాట్లాడే అవకాశం ఇస్తామని సమాచారం ఇచ్చారు.. కేసీఆర్ ను కసబ్తో పోల్చడం చూస్తే నా రక్తం మరిగిపోతుందని చెప్పుకొచ్చింది. నేను కేసీఆర్తో మాట్లాడక ఆరు నెలలు అవుతుందని మీడియా వేదికగా కవిత తెలిపింది.

## జల వివాదాల పరిష్కారానికి కేంద్రం సంపూర్ణ సహకారం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి ఓ కమిటీని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆ కమిటీని కేంద్ర జల్శక్తి మంత్రిత్వశాఖ నోటిఫై చేసిందని తెలిపారు. కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తోందని స్పష్టం చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా తెలుగురాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారని వివరించారు. ఈ కమిటీలో కేఆర్ఎంబీ, జీఆర్ఓఎంబీ చైర్మన్లు, సీడబ్ల్యూసీ , ఎన్డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజినీర్లు ఉన్నారని తెలిపారు. ఈ మేరకు నిన్న శుక్రవారం కిషన్రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు .

సంపూర? సహకారం..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నదీజలాల వినియోగంలో నెలకొన్న వివాదాల పరిష్కారానికి సంబంధించిన కమిటీని ఇవాళ కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నోటిఫై చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం.. సహకార సమాఖ్య విధానంతో.. గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి సంపూర? సహకారాన్ని అందిస్తోందని చెప్పుకొచ్చారు. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తోందని కిషన్రెడ్డి పేర్కొన్నారు.

కృషా?జలాల వినియోగంపై వాదనలు..

ఉదాహరణకు.. కృషా?నది జల వివాద పరిష్కారానికి 6 అక్టోబర్ 2023నాడు కేడబ్ల్యూడీటీ -2ను ఏర్పాటుచేసి.. అడిషనల్ టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ను నిర్దేశించింది. రెండేళ్ల కాల వ్యవధి 1 ఆగస్టు, 2025 నాడు ముగిసింది. కృషా?జలాల వినియోగంపై వాదనలు నడుస్తోండటంతో దీన్ని మరో ఏడాది (31 జూలై, 2026) పొడిగిస్తూ నిర?యం తీసుకుంది. ఇలా తెలుగు రాష్ట్రాల జల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం అన్నిరకాలుగా సహకరిస్తోంది.

అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు..

కాగా, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని చాప్టర్ 9, సెక్షన్ 84 ప్రకారం.. కృషా?, గోదావరి నదీ జలాల వినియోగానికి సంబంధించిన విషయంలో సమస్యల పరిష్కారం కోసం అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటైంది. 16, జూలై 2025 నాడు ఢిల్లీలో కేంద్ర జలవనరుల శాఖ (జల్శక్తి) మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్న విషయం తెలిసిందే.

ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో కమిటీ..

ఈ సమావేశంలో.. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదాలను ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రస్తావించగా.. వాటిని చర్చించి, సాంకేతికతంగా పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఇరు రాష్ట్రాల ప్రతినిధులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని అపెక్స్ కౌన్సిల్ నిర?యించింది. ఇందుకోసం ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని సూచించింది. డిసెంబర్ 23, 2025 నాడు తెలంగాణ ప్రభుత్వం నామినేట్ చేయడంతో నిన్న శుక్రవారం కేంద్ర జలవనరుల సంఘం కొత్త కమిటీని నోటిఫై చేసింది.

కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వంలో..

ఈ కమిటీకి కేంద్ర జల వనరుల సంఘం చైర్మన్ నేతృత్వం వహించనున్నారు.

# క్రిమిలేయర్ ఎత్తివేయాలి

● బీసీలకే ఎందుకు ఈ నిబంధనలు ● బీసీల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న దీనిని తొలగించాలి
● డిమాండ్ల సాధనకై జనవరి 8న విజయవాడలో రెండు రాష్ట్రాల బీసీ ఉద్యోగుల బహిరంగ సభ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీల అభివృద్ధికి ఆటంకంగా ఉన్న క్రిమిలేయర్ నిబంధన ఎత్తివేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష?య్య డిమాండ్ చేశారు. ఏ సామాజిక వర్గానికి లేని నిబంధన బీసీలకే ఎందుకు అని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ నిబంధన ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 8న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రెండు రాష్ట్రాల బీసీ ఉద్యోగుల సదస్సు జరుగుతుందని వెల్లడించారు. ఈ సభకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సవితా, కొల్లు రవీందర్ తదితరులు మంత్రివర్గ సభ్యులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్. కృష?య్య ప్రసంగిస్తూ బీసీ ఉద్యోగులకు ప్రమాషన్ రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు పెడతామన్నారు బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోదాలు, అడ్డంకులు ఏమీలేవు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని బలమైన సిఫార్సులున్నాయి. అయినప్పటికీ కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. విద్యా, ఉద్యోగ నియామకాలలో బి.సి రిజర్వేషన్ల పై క్రిమిలేయర్ నిబంధన విధించిన తీరు బి.సి ల పై వివకి, చిన్న చూపు చూస్తున్నట్లు స్పష్టంగా కన్పిస్తుంది. ఆరు రిజర్వేషన్ల వర్గాలు ఎస్సి/ ఎస్టీ/ వికలాంగులు/ ఎస్సిసి/మహిళ రిజర్వేషన్లకు లేని క్రిమిలేయర్ బి.సి.ల కే ఎందుకు విధించారు? రిజర్వేషన్ల లక్ష్యం ఆర్థికాభివృద్ధి కాదు. పాలన లో బి.సి. లకు భాగస్వామ్యం కల్పించడం ఒకటైతే-రిజర్వేషన్ల ద్వారా చదువు, ఉద్యోగం తద్వార అధికారం లో ఈ వర్గాల సామాజిక హోదా పెంచడం ఇంకొక భాగం. కాని అర్థం-వర్థం లేని క్రిమిలేయర్ బి.సి. లకే ఎందుకు కల్పించడం అర్థం లేదా? ఇది బి.సి ల పట్ల వివక్షత కాదా? ప్రభుత్వాలు ఇంత చిన్న విషయం లో కూడా బి.సి లకు అన్యాయం చేశారని విమర్శించాడు. పార్లమెంట్ లో బి సి బిల్లు పెట్టి అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. కేంద్రం లో బి.సి లకు ప్రతేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి 2 లక్షల కోట్లతో ప్రతేక అభివృద్ధి పథకం ప్రకటించాలి. బిసిల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతం పెంచాలి. బి.సి లకు పారిశ్రామిక పాలసీ లో 50 శాతం కోటా ఇవ్వాలి. హై కోర్టు సుప్రీంకోర్టు జడ్జిల నియమాకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ-రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. ప్రైవేటు రంగం లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. కేంద్రంలో ఖాళీగా యున్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని కృష?య్య డిమాండ్ చేశారు.

# బీజేపీ అజేయమైన శక్తిగా ఎదగాలి

● గ్రూపులు బువ్వ పెట్టవు ● నన్ను గెలిపించారు.. మీ గెలుపు కోసం నేను కూడా కష్టపడతాను
● గ్రామపంచాయతీ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించాం ● మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం కమలం వికసిస్తుంది
● మున్సిపల్ ఎన్నికల సన్నాహక సభలో ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో.. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న మున్సిపాలిటీలలో ఉన్న నాయకులతో ఎంపీ ఈటల రాజేందర్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ డివిజన్ మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో పనిచేస్తున్న నాయకులందరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రాజకీయ నాయకుడికి గెలవడమే అంతిమ గీటురాయి. సుపరిపాలన, ప్రజలు మెచ్చే పాలన అందించడమే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని అన్నారు. మన పరివార క్షేత్రాలు అనేక సమస్యల మీద కొట్లాడుతాయి. కానీ వాటిని పరిష్కరించే సత్తా అధికారంలోకి వస్తేనే ఉంటుందన్నారు. అనేక సంవత్సరాల స్వప్నం 370 ఆర్టికల్ రద్దు కేంద్రంలో ప్రభుత్వం ఉండటంవల్లనే సాధ్యమైంది.

రామాలయం కోసం అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారు, వేలమంది జైల్లో మగ్గారు. చివరికి అది ఫుల్ ఫిల్ అయింది అంటే కేంద్రంలో మన ప్రభుత్వం ఉండటం వల్లనే అని గుర్తు చేశారు. అధికారం రాకపోతే.. మనం గెలిచిన వారి ఇంటి ముందు కాపలాకాయాల్సిందే.

మస్కా కొట్టి పని చేయించుకునే పరిస్థితి పోవాలంటే మనం గెలవాలి. దుర్మార్గాన్ని ఆపగలిగే శక్తి అధికారానికే ఉంటుందన్నారు. తాను ఎంపీగా గెలిచానంటే అది మీ అందరి అండతోనే అని అన్నారు. 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో.. హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్క ఎంపీపీ కానీ.. ఒక్క జడ్పిటిసి కానీ.. ఒక మున్సిపల్ చైర్మన్ కానీ... నీటి సంఘాల చైర్మన్లు సింగిల్ విండో చైర్మన్లు ఏదీ ఓడిపోలేదన్నారు. వయసు, రాజకీయ జీవితం చిన్నదే అయినా.. తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా కొట్లాడాను.. ఒక 40 ఎలక్షన్స్ కు ఇంచార్జిగా పనిచేశానని గుర్తు చేశారు.

గెలవాలంటే మొట్టమొదటిగా మంచి అభ్యర్థిని ఎంపిక చేయండి.

సామాజిక వర్గాల సమీకరణ మర్చిపోవద్దు. వాతావరణ కల్పన జరగాలన్నారు. ఎదుటివారికి చెమటలు పట్టించాలి. గట్టి లీడర్లను పార్టీలో చేర్చుకోవాలన్నారు. భారతీయ జనతా పార్టీ 2 ఎంపీ సీట్లు గెలిస్తే అది ఒకటి గుజరాత్ నుంచి ఇంకోటి తెలంగాణ నుంచి.. ఇప్పుడు గుజరాత్ ఎక్కడ ఉంది తెలంగాణ ఎక్కడ ఉంది ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఒక పెద్ద మనిషి మమ్మల్ని హెచ్చరించారు. 27 ఏళ్ల తర్వాత కూడా గుజరాత్ లో మళ్లీ అధికారంలోకి వస్తే.. 45 ఏళ్ల తర్వాత కూడా తెలంగాణలో అధికారం వస్తుందో రాదో అనే సంశయంలో ఉన్నారు అని అన్నారు. పార్టీలో చేరిన లీడర్లను గౌరవించండి అక్కున చేర్చుకోండి కాకులు గద్దల లెక్క పొడవకండి. రాజకీయాల్లో విశాల హృదయంతో ఉండాలి, తెలంగాణ ఉద్యమం కోసం కాళ్ళ మీద పడి నాయకులను కాపాడుకున్నాం. వేరే పార్టీ వారిని తెచ్చుకున్నాం, ఎన్నికల్లో గెలిపించుకున్నాం అని గుర్తు చేశారు. మోడీ ప్రధానమంత్రి అయితేనే దేశం సుభిక్షంగా ఉంటుందని దేశవ్యాప్తంగా ఒక వేవ్ వచ్చింది. ఈటల రాజేందర్ వల్ల కొంచెం ఎక్కువ ఓట్లు రావచ్చు కానీ గెలిచింది మాత్రం మోదీ గారి వల్లనే. ఆ వేవ్ ను మనకు అనుకూలంగా మార్చుకోవడం వల్లనే నాలుగు లక్షల మెజారిటీ వచ్చిందన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేయడం నుండి తాను సైతం అండగా ఉంటాను. జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ మాజీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి నందా రెడ్డి చంద్రారెడ్డి శోభమ్మ రామోజీ సురేష్ మోహన్ రెడ్డి సుధాకర్ లక్ష్మమ్మ శైలజ వెంకటరెడ్డి శ్రీనివాస్ పావని తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయం..

● అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ నేతల ఆందోళన ● అసెంబ్లీని ముఖ్యమంత్రి రేవంత్ బూతులమయం చేసేశాడు ● సభను ఏకపక్షంగా నడిపిస్తున్నారు.. అందుకే వాకౌట్ చేశాం : హరీష్ రావు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేడు శనివారం అసెంబ్లీ సమావేశాన్ని బహిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ నిర?యం తీసుకుంది. నేటి సభకు హాజరు కావొద్దని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నేటి ఉదయం తెలంగాణ భవన్ లో కృషా? నదీ జలాలు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుంది.

ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఫార్మర్ అసోసియేషన్స్ (ఫైఫా) 2025 ఆర్థిక శాఖ నోటిఫికేషన్ పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. సిగరెట్, జర్దా టోబాకో, గుట్కా ప్యాకింగ్ మిషన్లపై భారీ ఎక్సైజ్ పన్ను పెరిగినప్పటి నుండి రైతులు, గ్రామీణ వ్యాపారవేత్తలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో పడుతున్నారు. దేశంలో ఇప్పటికే టోబాకో పంటపై ఉన్న పన్నుల భారం రైతులపై తీవ్ర ప్రభావం చూపించడమే కాకుండా, పెరిగిన పన్నులు స్మగ్లింగ్, అవినీతికి ప్రేరణ ఇచ్చే ప్రమాదం కూడా ఉందని ఫైఫా హెచ్చరిస్తుంది. సిగరెట్ ధరల పెరుగుదల వల్ల రైతులకు సరఫరా తగ్గి మార్కెట్‌లో అధిక ధరలతో ఆదాయపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫైఫా ప్రభుత్వాన్ని ఈ పన్ను పెంపును రద్దు చేసి, రైతుల జీవనోపాధిని రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది.

## గోడరేజ్ జెర్సీ ₹20 బాదం మిల్క్




గోడరేజ్ జెర్సీ ₹20 ధరతో 110 మిలీ లీటర్ల బాదం మిల్క్‌ను మార్కెట్లో విడుదల చేసింది. ఇది భారతదేశంలో తొలిసారి ఈ ధరకు లభించే బాదం మిల్క్, ప్రాచుర్యంలో ఉన్న ఇతర బ్రాండ్లతో పోలిస్తే ₹10 తక్కువ. ఈ ఉత్పత్తి పాఠశాల-వెళ్లే పిల్లలతో పాటు అందరి కోసం పోషకాహారాన్ని అందుబాటులో ఉంచి, సులభంగా కొనుగోలు చేయదగినది. బాదం మిల్క్ భారతీయ గృహాల్లో ప్రధానమైన పానీయంగా, శక్తినిచ్చే, ఆరోగ్యకరమైన ఆహారంగా పేరుగాంచింది. కొత్త ప్యాక్, సుస్థిర శక్తి, విటమిన్లు, ప్రోటీన్, కాల్షియం వంటి పోషకాలను అందిస్తూ, ప్రతి కుటుంబానికి సరసమైన ధరలో అందిస్తోంది.

## మరుతి సుజుకి 2025లో 22.55 లక్షల వాహనాల ఉత్పత్తి




మరుతి సుజుకి ఇండియా 2025 సంవత్సరంలో 22.55 లక్షల వాహనాలను ఉత్పత్తి చేసి కొత్త రికార్డు సృష్టించింది. ఇది రెండవ వరుసగా సంవత్సరం, ఎప్పటిలాగే 20 లక్షల ఉత్పత్తి దాటి సంస్థకు ఇదే అత్యధిక ఉత్పత్తి. ఇందులో దేశీయ అమ్మకాలు, ఎగుమతులు మరియు ఓఈఎం సరఫరా వాహనాలు కూడా ఉన్నాయి. టాప్ 5 ఉత్పత్తి మోడళ్లు: ఫ్రోనక్స్, బలెనో, స్విఫ్ట్, డిజైర్, మరియు ఎర్టిగా. ఈ విజయాన్ని సంస్థ ఉద్యోగుల కృషి మరియు సరఫరాదారులతో ఉన్న సహకారం వల్ల సాధించామని, గ్లోబల్ ప్రామాణికతతో భారత్ యొక్క ఆటోమొబైల్ ఉత్పత్తి వ్యవస్థ శక్తివంతంగా ఉందని కంపెనీ ఎండీ హిసాషి టకేయుచి చెప్పారు.

## హ్యుందాయ్ వెన్యూలో కొత్త హెచ్‌ఎక్స్5ం వేరియంట్ ప్రవేశపెట్టింది




హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, తన నూతన హ్యుందాయ్ వెన్యూలో కొత్త హెచ్‌ఎక్స్5ం వేరియంట్‌ను 9,99,900 రూపాయల (ఎక్స్-షోరూమ్) ధరతో పరిచయం చేసింది. ఈ వేరియంట్‌లో కప్పా 1.2ఎల్ పెట్రోల్ ఇంజిన్ - ఎంటి, అలాగే వివిధ ఫీచర్లు ఉన్నాయి: రూఫ్ రైల్స్, క్వాడ్ బీమ్ ఎల్ఈడీ హెడ్‌లాంప్స్, రియర్ విండో సన్‌షేడ్, స్మార్ట్‌ఫోన్ వైర్‌లెస్ ఛార్జర్, డ్రైవర్ కంఫర్ట్ కోసం కంసోల్ ఆర్మ్‌రెస్ట్, రియర్ వైపర్, డ్రైవర్ పవర్ విండో (ఆటో అప్ డౌన్) వంటి ఆప్షన్లు. వీటి ద్వారా డ్రైవింగ్ అనుభవం మరింత సౌకర్యవంతంగా మారుతుంది. ఈ వేరియంట్ ప్రవేశపెట్టడం ద్వారా వెన్యూకి మరింత విలువను చేర్చింది. 50,000 బుకింగ్స్‌ను అందుకున్న ఈ వేరియంట్, కస్టమర్ల అభ్యర్థనలను నమ్మకంగా తీర్చడానికి హ్యుందాయ్ వెళ్ళిపోతున్నట్లు కంపెనీ తెలిపింది.

## ఆక్సిస్ బ్యాంక్ ‘ఫ్లాష్‌బ్యాక్’ తో సీనియర్లను సత్కరించింది

AXIS BANK

ఆక్సిస్ బ్యాంక్, తన సీనియర్ సిటిజన్ కస్టమర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన “ఫ్లాష్‌బ్యాక్” ఉత్సవాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బ్యాంక్, 60ల మరియు 70ల దశకంలోని క్లాసికల్ సినిమాలను తన సీనియర్ కస్టమర్లకు ప్రదర్శించింది. తెలుగు, తమిళం, కన్నడ, మళయాళం వంటి ప్రాంతీయ భాషల్లోను సినిమాలు ప్రదర్శించడంతో స్థానిక ప్రజలతో సాంస్కృతిక బంధం కూడా పెరిగింది. దేశం వ్యాప్తంగా 22 నగరాలలో పివీఆర్, సెన్కో, వైబ్స్ మరియు మార్జీతో భాగస్వామ్యంతో ఈ సినిమాలు ప్రదర్శించబడ్డాయి. ఆక్సిస్ బ్యాంక్ ఈ కార్యక్రమం ద్వారా కస్టమర్లతో మరింత దగ్గరగా చేరడమే కాకుండా, సీనియర్ కస్టమర్లను శుభాకాంక్షలు తెలుపుతుంది.

## ఫిబ్రవరి 1 నుంచి కొత్త ఫాస్టాగ్ నిబంధనలు




నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి కార్లు, జీపులు, వ్యాన్లు సహా అన్ని వాహనాలకు నో యువర్ వెహికల్ (కేవైవీ) ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఫాస్టాగ్ కస్టమర్ల సౌకర్యాన్ని మెరుగుపరచడం, హైవేలో వారు ఎదుర్కొంటున్న యాక్టివేషన్ ఇబ్బందులను తొలగించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడించింది. అన్ని పత్రాలు ఉన్నప్పటికీ కేవైవీ ప్రక్రియ వల్ల ఫాస్టాగ్ యాక్టివేషన్ కోసం ఎక్కువ సమయం వృధా అవుతోందని, అందుకే ఈ నిబంధనను తెచ్చినట్టు ఎన్‌హెచ్‌ఏఐ స్పష్టం చేసింది. ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్‌లకు సైతం కేవైవీ అవసరంలేదని పేర్కొంది. కొత్త నిబంధనల ప్రకారం, ఫాస్టాగ్ కనిపించే విధంగా లేకపోవడం, పొరపాట్లు ఉండటం, దుర్వినియోగం కావడం వంటి సందరాల్లో మాత్రమే కేవైవీ తప్పనిసరి. సాధారణ కస్టమర్లకు ఇక దీని అవసరం ఉండదు. అలగే, వాహన్ డేటాబేస్ నుంచి వాహన వివరాలను ధృవీకరించి ఫాస్టాగ్ ఇచ్చే సమయంలో బ్యాంకులు యాక్టివేషన్ ప్రక్రియ పూర్తి చేస్తాయి. ఒకవేళ డేటాబేస్‌లో వివరాలు లభించకపోతే, ఆర్‌సీని ఆధారంగా వెరిఫికేషన్ చేస్తాయి. ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసిన ఫాస్టాగ్‌లకూ ఇదే విధానం వర్తిస్తుంది. ఇప్పటివరకు వాహనానికి సంబంధించి ముందు, సైడ్‌వ్యూ ఫోటోలతో పాటు ఆర్‌సీ, విండ్‌షీల్డ్‌పై ఫాస్టాగ్ స్టిక్కర్ ఫోటోలో అప్‌లోడ్ చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ ఇబ్బందులు తొలగనున్నాయి.

## స్టాక్ మార్కెట్ ర్యాలీ, బ్యాంక్ నిఫ్టీలో పాజిటివ్ ట్రెండ్

గత వారం స్టాక్ మార్కెట్లు పాజిటివ్ ర్యాలీని అనుభవించాయి. నిఫ్టీ 1.12% పెరిగింది, సెన్సెక్స్ 700 పాయింట్లు పెరిగింది. మెటల్ ఇండెక్స్ 5.63% పెరిగి అత్యధిక ప్రదర్శన ఇచ్చింది, మరి ఎఫ్‌ఎంసిజి ఇండెక్స్ 3.68% క్షీణించింది. మార్కెట్ 50-రోజుల ఎస్ఎంఏ వద్ద మద్దతు తీసుకుని తిరిగి క్షిప్రంగా పెరిగింది. ట్రేడర్లకు 26,250/85500 మరియు 26,100/85000 స్థాయిలు మద్దతుగా ఉంటే, 26,500/86200 మరియు 26,700/86700 వరకు మార్కెట్ పెరిగే అవకాశం ఉంది. బ్యాంక్ నిఫ్టీ కూడా పాజిటివ్ ట్రెండ్‌లో ఉండి, 59,800 మరియు 59,500 మద్దతు స్థాయిలుగా ఉన్నాయి. 59,500 కింద మార్కెట్ మారినట్లుగా భావించవచ్చు. సాంకేతికంగా, వారపు చార్టులలో, ఇది బుల్లిష్ కొవ్వొత్తిని ఏర్పరచింది మరియు రోజువారీ చార్టులలో, ఇది అప్‌ట్రెండ్ కొనసాగింపు నిర్మాణాన్ని కలిగి ఉంది, ఇది చాలావరకు సానుకూలంగా ఉంది.




# దేశంలో పెరుగుతున్న వైట్ కాలర్ ఉగ్రవాదం

- దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విద్యావంతులు
- ఈ ధోరణి చాలా ఆందోళనకరమంటూ రాజ్నాథ్ సింగ్ వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : దేశంలో 'వైట్ కాలర్' ఉగ్రవాదం పెరుగుతున్న ధోరణి ఆందోళన కలిగిస్తోందని రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ అన్నారు. అత్యంత విద్యావంతులైన కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రాజస్థాన్లోని ఉదయ్పూర్లో భూపాల్ నోబుల్స్ విశ్వవిద్యాలయం 104వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో రాజ్నాథ్ సింగ్ పాల్గొన్నారు. గతేడాది నవంబర్ 10న దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడును ప్రస్తావిస్తూ వైట్ కాలర్ ఉగ్రవాదంపై ఆవేదన వ్యక్తం చేశారు. జ్ఞానంతో పాటు విలువలు, నైతికత ఎంత అవసరమో ఆ ఘటన తెలియజేస్తుందని చెప్పారు. రోగులకు ప్రిస్క్రిప్షన్పై 'ఆర్ ఎక్స్' అని రాసే వైద్యుల చేతుల్లో 'ఆర్డీఎక్స్' ఉండటం దురదృష్టకరమని రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. మరోవైపు దేశంలోని డిఫెన్స్ స్టార్టప్లు అదుతేమైన పనితీరు కనబరుస్తున్నాయని ఈ సందరరేగా రాజ్నాథ్ సింగ్ చెప్పారు. రాబోయే 15 నుంచి 20 ఏళ్లలో ఆయుధాల తయారీలో భారత్ పూర్తి స్వయం సమృద్ధి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు."వైట్-కాలర్ ఉగ్రవాదం అనే ఆందోళనకరమైన ధోరణి ఈ రోజు దేశంలో పెరుగుతోంది. అత్యంత విద్యావంతులైన వారిలో కొందరు సమాజానికి, దేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్నారు. మీరు చూశారు. దిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరిగింది. అది చేసింది ఎవరు ఓ వైద్యుడు. రోగులకు ప్రిస్క్రిప్షన్ పైన ఆర్ఎక్స్ రాసిన తర్వాత వైద్యులు మందులు రాస్తారు. ఐతే కొందరి వైద్యుల చేతుల్లో ఆర్డీఎక్స్ ఉంది. జ్ఞానంతో పాటు సంస్కారం కూడా ఉండాలి." అది రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ అన్నారు.

నీతి, నైతికత ముఖ్యం : 'విద్య ఉద్దేశం కేవలం వృత్తిపరమైన విజయం మాత్రమే కాదు, నైతికత, నీతి, మానవ వ్యక్తిత్వ వికాసం కూడా. నవంబర్ 10న ఎర్రకోట వెలుపల బాంబు పేలుడు జరిగింది. ఈ ఘటనలో 15 మంది మరణించారు. ఈ పేలుడుకు కారణమైన ఐ20 కారులను డాక్టర్ ఉమర్ ఉన్ నబీ నడిపాడు. ఈ కేసు దర్యాప్తులోనే వైట్-కాలర్ ఉగ్రవాద ముఠా గురించి తెలిసింది. దీని ఫలితంగా ముజమ్మిల్ గనాయ్, అదీల్ రథర్, షహీనా సయీద్ అనే ముగ్గురు వైద్యులతోపాటు, మరికొందిరిని అరెస్టు చేశారు" అని రాజ్నాథ్ తెలిపారు.

రక్షణ రంగ స్టార్టప్లు : దేశంలో ప్రస్తుతం అనేక రక్షణ రంగ స్టార్టప్లు అదుతేంగా పనిచేస్తున్నాయని రాజ్నాథ్ సింగ్ పేర్కొన్నారు. రానున్న 15-20 ఏళ్లలో ఆయుధాల విషయంలో భారత్ పూర్తిగా స్వావలంబన సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు. కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, ఇతర సాంకేతికతలు ప్రజల జీవితాలను, పనితీరుని మారుస్తున్నాయని అన్నారు. వీటిని భారతదేశ అభివృద్ధిని మరింత ముందుకు నడిపించడానికి సానుకూలంగా ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం భారత్ ప్రపంచంలో నాల్గో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా పయనిస్తోందని రాజ్నాథ్ సింగ్ అన్నారు. ఈ ప్రయాణంలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు ఆత్మగౌరవం, అహంకారం మధ్య ఉన్న తేడాను అర్థం చేసుకోవాలని, వాటి మధ్య ఉన్న సన్నని గీతను ఎప్పుడూ దాటవద్దని ప్రజలను కోరారు. ఆత్మగౌరవాన్ని ఎప్పుడూ అహంకారంగా మారనీయవద్దని ఆయన అన్నారు. మేవాఢ్ రాజా ఘనత రాజస్థాన్లోని ఉదయ్పూర్లో భూపాల్ నోబుల్స్ విశ్వవిద్యాలయాన్ని 1923లో మేవాఢ్ రాజా మహారాణా భూపాల్ సింగ్ జీ స్థాపించారు. నేటికి ఆ యూనివర్సిటీకి 104 వసంతాలు. ఈ సందరరేగా రాజ్నాథ్ సింగ్ ఆయనకు నివాళులు అర్పించారు. మహారాణా భూపాల్ సింగ్ ఒక గొప్ప పాలకుడు మాత్రమే కాదని, దూరదృష్టి కలిగిన విద్యావేత్త, నిబద్ధత కలిగిన దేశభక్తుడని కొనియాడారు. 'భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సంస్థానాల విలీనం జరిగింది. ఆ సమయంలో మహారాణా భూపాల్ సింగ్జీ తన సంస్థానాన్ని స్వఛరేదంగా భారత్లో విలీనం చేశారు. ఆయన తన రాజ్యం గురించి, సంపద, ఐశ్వర్యం గురించి చింతించలేదు' అని రాజ్నాథ్ అన్నారు.

వాస్తవానికి మహారాణా భూపాల్ సింగ్ 1930-48 వరకు మేవాఢ్ (ఉదయ్పూర్) సంస్థానాన్ని పాలించారు. 1948 నుంచి 1955లో మరణించే వరకు ఆయన రాజస్థాన్ మొదటి రాజప్రముఖ్గా పనిచేశారు.

# బంగ్లాదేశ్ తరహా తిరుగుబాటు రావాలి

- పాలకులను రోడ్ల మీద పరుగెత్తించి కొట్టాలి
- శ్రీలంక, నేపాల్ను చూసి నేర్చుకోవాలంటూ ఉద్వేగం
- కుర్చీల నుంచి ఈడ్చుకురండి అంటూ ఫైర్
- జేజేపీ చీఫ్ అజయ్ చౌతాలా వ్యాఖ్యలతో హరియాణా రాజకీయాల్లో కలకలం



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ దేశాల్లో మాదిరిగా భారత్లో కూడా అలాంటి ఉద్యమమే రావాలన్నారు జననాయక్ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అజయ్ సింగ్ చౌతాలా. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన పాలకులను గద్దె దించడానికి తిరుగుబాటు మార్గాన్ని ఎంచుకోవాలంటూ ఆయన యువతకు పిలుపునిచ్చారు. హరియాణా మహేంద్రగఢ్లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

'కుర్చీల నుంచి ఈడ్చుకురండి' : పాలకుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన అజయ్ చౌతాలా, కార్యకర్తలను ఉద్దేశించి ఆవేశంగా ప్రసంగించారు. "యువత మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఇక చూస్తూ ఊరుకుంటే లాభం లేదు. పాలకులను వారి కుర్చీల నుంచి కిందకు లాగాలి. వారిని రోడ్ల మీదకు ఈడ్చుకు రావాలి. అంతటితో ఆగకూడదు, వారిని వీధుల వెంబడి పరుగెత్తించి మరీ కొట్టాలి. దేశం విడిచి పారిపోయేలా వారిని తరిమికొట్టాలి" అని అజయ్ చౌతాలా తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు.

'పొరుగు దేశాలను చూసి నేర్చుకోండి' :మన చుట్టుపక్కల దేశాల్లో యువత ఎలా పోరాడారో చూడాలంటూ ఆయన ఉదాహరణలు చెప్పారు. "బంగ్లాదేశ్లో ఏం జరిగిందో మనందరికీ తెలుసు. అక్కడ యువత తిరగబడ్డారు. ప్రభుత్వాన్ని కూల్చేశారు. పాలకులను దేశం విడిచి పారిపోయేలా చేశారు. శ్రీలంకలో కూడా యువతే ప్రభుత్వాన్ని గద్దె దించింది. రాత్రికి రాత్రే పాలకులు పారిపోయారు. నేపాల్లో కూడా యువత ఏకమైంది. పాలకులను కొట్టి మరీ దేశం దాటించింది. ఇప్పుడు మనం కూడా అదే చేయాలి. ఇక్కడ కూడా అలాంటి ఉద్యమమే రావాలి. మనం సంఘటితం కావాలి. అప్పుడే ఈ దుష్పరిపాలన నుంచి మనకు విముక్తి లభిస్తుంది" అని ఆయన పిలుపునిచ్చారు.

'తంద్రీకొడుకులే దేశాన్ని నాశనం చేశారు' :ఈ ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీని కూడా అజయ్ చౌతాలా వదలలేదు. ప్రతిపక్ష కాంగ్రెస్, అధికార పార్టీకి 'బి-టీమ్'లా పనిచేస్తోందని ఆరోపించారు. "నేను ఒక్కడినే ఈ మాట అనడం లేదు. హరియాణాలో ప్రతి ఒక్కరూ ఇదే అనుకుంటున్నారు. రోహ్తక్ జిల్లాలో భూపిందర్ సింగ్ హుడాకు, కాంగ్రెస్కు జనం అధికారం కట్టబెట్టారు. కానీ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది ఆ తండ్రీకొడుకులే అని ఇప్పుడు ప్రజలే అంటున్నారు" అని మండిపడ్డారు.

'సొంత తమ్ముడే మద్దతివ్వలేదు' : మరోవైపు అజయ్ చౌతాలా వ్యాఖ్యలపై ఆయన సోదరుడు, ఇండియన్ నేషనల్ లోక్దళ్ చీఫ్ అభయ్ చౌతాలా స్పందించడానికి నిరాకరించారు. "అబద్ధాల దుకాణం, మోసాల షాపు ఎప్పుడో మూతపడింది" అంటూ వ్యంగ్యంగా మాట్లాడిన ఆయన, అన్నకు మద్దతు ఇవ్వలేదు.

ఓటమి భయంతోనే ఫ్రస్ట్రేషన్ : కాగా, అజయ్ చౌతాలా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు హరియాణ క్యాబినెట్ మంత్రి కృష?న్ బేడీ. "ప్రజాస్వామ్యంలో ఇలాంటి మాటలకు చోటు లేదు. ప్రజలే ఈ వ్యాఖ్యలను అసహ్యించుకుంటారు. అజయ్ చౌతాలా గతంలో ఒక మాట అన్నారు. 'నేను ఎన్ని గాయాలైనా భరిస్తాను కానీ, ఓట్లు కోల్పోతే వచ్చే గాయాన్ని తట్టుకోలేను' అని చెప్పారు. ఇప్పుడు ఓట్లు పడలేదన్న బాధతోనే ఆయన ఇలా పిచ్చిగా మాట్లాడుతున్నారు. వారి సొంత ఇంట్లోనే గొడవలు ఉన్నాయి. అందుకే ఈ ఫ్రస్ట్రేషన్" అని మంత్రి కృష?న్ బేడీ ఎద్దేవా చేశారు.



# గ్రీన్ కార్డు నిబంధనలు మరింత కఠినతరం

- వివాహం నిజమైనదా కాదా, వాళ్లు నిజంగానే కలిసున్నారా అని ఆరాలు
- అధికారులు నిశితంగా పరిశీలించి తరువాతే నిర్ధరణలు
- ట్రంప్ ప్రభుత్వ ఆదేశాలతో వివాహ ఆధారిత గ్రీన్ కార్డ్పై అనుమానాలు

అమెరికాలో శాశ్వత నివాస అనుమతిని ఇచ్చే గ్రీన్ కార్డు విషయంలో ట్రంప్ ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేసింది. గ్రీన్ కార్డు హోల్డర్లు అమెరికా పౌరులతో సమానం కానప్పటికీ, వారికి అనేక సమాన హక్కులు లభిస్తాయని తెలిసిందే. గ్రీన్ కార్డు పొందడానికి ఒక సులువైన మార్గంగా అమెరికా పౌరులని వివాహం చేసుకునేవారు. ఈ క్రమంలో అమెరికా పౌరుడిని వివాహం చేసుకోవడం మాత్రమే గ్రీన్ కార్డు పొందడానికి హామీ కాదని అమెరికన్ ఇమ్మిగ్రేషన్ అటార్నీలు హెచ్చరించారు. గ్రీన్ కార్డు విషయంలో ట్రంప్ ప్రభుత్వ నిబంధనలు కఠినతరం వివాహ ఆధారిత గ్రీన్ కార్డు దరఖాస్తులను డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం మరింత నిశితంగా పరిశీలిస్తోంది. అధికారులు కేవలం కాగితాలపై చట్టబద్ధంగా ఉండటమే కుండా, వివాహం నిజమైనదా కాదా అనే దానిపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రభుత్వం డైవర్సిటీ వీసా (%ణఎ%) లాటరీని నిలిపివేసింది. ఇమ్మిగ్రేషన్ అటార్నీ బ్రాడ్ బర్న్స్టీన్ మాట్లాడుతూ.. కేవలం రిలేషన్లో ఉండటం వల్ల గ్రీన్ కార్డు రాదని, కలిసి జీవించడం వల్ల వస్తుందని అన్నారు. భార్యాభర్తలు ఒకే ఇంట్లో నివసించకపోతే, కేవలం మ్యారేజీ మాత్రమే చేసుకున్నట్లు గుర్తిస్తే వారి గ్రీన్ కార్డు దరఖాస్తు తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు. భార్యాభర్తలు కలిసి జీవించడం ముఖ్యం ఫేస్బుక్లో ఒక వీడియో విడుదల చేశారు. వివాహ సంబంధిత కేసులలో, మీరు ఎందుకు విడిగా ఉంటున్నారనే దానితో ఇమ్మిగ్రేషన్ అధికారులకు సంబంధం లేదని, అది ఉద్యోగం, చదువు, డబ్బు, సౌలభ్యం కోసమైనా పట్టించుకోరని బ్రాడ్ బర్న్ స్టీన్ అన్నారు. అమెరికా అధికారులకు కేవలం మీరు నిజంగా భార్యాభర్తలుగా కలిసి జీవిస్తున్నారా లేదా అనే దానిపైనే ఆసక్తి ఉంటుందని ఆయన తెలిపారు. ఇమ్మిగ్రేషన్ అటార్నీ బూన్ ఇంకా ఏమన్నారంటే.. 'భార్యాభర్తలు రెగ్యూలర్గా ఒకే ఇంట్లో నివసించకపోతే, ఇమ్మిగ్రేషన్ విభాగం వివాహంపై విచారణ ప్రారంభిస్తుంది. విచారణ ప్రారంభమైన తర్వాత, అధికారులు గ్రీన్ కార్డు ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉంది. కనుక మీరు గ్రీన్ కార్డు కోరుకుంటే కేవలం వివాహం మాత్రమే చేసుకోవడమే కాదు, ఆపై కలిసి జీవించాలి' అన్నారు. అమెరికన్ సిటిజెన్షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ కేవలం చిరునామాలను మాత్రమే కాకుండా, వారి మధ్య ఉన్న రిలేషన్షిప్ నిజనిజాలను కూడా పరిశీలించిన తరువాతే వారికి గ్రీన్ కార్డు ఇస్తుందని పేర్కొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వాల ఆటలు!

- ఆరేళ్లు నిండితేనే ఒకటో తరగతిలో చేరొచ్చన్న నిబంధనలు
- ఈ నిబంధనకు పలు రాష్ట్రాల విముఖత
- నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ వర్సెస్ రాష్ట్రాలుగా మారిన పరిస్థితులు




న్యూఢిల్లీ : భారత విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం-2020 (ఎన్ఈపీ) అమలులో పలు అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఒకటో తరగతిలో చేరాలంటే బాలబాలికలకు కనీసం ఆరు సంవత్సరాల వయస్సు నిండి ఉండాలన్న కేంద్ర ప్రభుత్వ నిబంధనను అమలు చేయడం లేదు. కొన్ని రాష్ట్రాలు ఈ నిబంధనను అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. మరికొన్ని ఆసక్తి చూపడం లేదు. తాజా నివేదికల ప్రకారం, 2026 ప్రారంభమైనప్పటికీ తమిళనాడు, కేరళ లాంటి ప్రధాన రాష్ట్రాలతో సహా, మొత్తం ఆరు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ఈ నిబంధనను ఇంకా అమలులోకి తీసుకురాలేదు.

నిబంధనలు ఏం చెబుతున్నాయ్?

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ గత మూడేళ్లుగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు జాతీయ విద్యావిధానం అమలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తోంది. ప్రాథమిక విద్యలో ఏకరూపత తీసుకురావడానికి 5+3+3+4 విద్యా విధానాన్ని కేంద్రం ప్రతిపాదించింది. దీని ప్రకారం, బాలబాలికలకు మొదటి మూడు సంవత్సరాలు అంగన్వాడీ లేదా ప్రీ-స్కూల్ విద్యకు పంపించాలి. ఒక విద్యార్థి ఒకటో తరగతికి వచ్చేసరికి ఖచ్చితంగా 6 ఏళ్ల వయస్సు నిండి ఉండాలి. తదుపరి రెండేళ్లు ఒకటో తరగతి, రెండో తరగతి చదవాలి (6 నుంచి 8 ఏళ్ల వరకు). అంటే ఒక విద్యార్థి అక్షరాస్యత వైపు అడుగులు వేసే ముందు 3 ఏళ్లపాటు కేవలం ఆటపాటల ద్వారా పాఠాలు నేర్చుకునే వాతావరణం ఉండాలి.

రాష్ట్రాల విముఖత : తమిళనాడు, కేరళ లాంటి రాష్ట్రాలు ఈ విషయంలో భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు 5 ఏళ్లకే పాఠశాల విద్య ప్రారంభించే సంప్రదాయం ఉందని, అందువల్ల ఒక్కసారిగా బాలబాలిక పాఠశాల ప్రవేశ వయస్సును 6 ఏళ్లకు పెంచితే, నూతన విద్యాసంవత్సరం జీరో ఇయర్ అయ్యే అవకాశం ఉందని వాదిస్తున్నాయి. అంతేకాదు ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ గందరగోళంలో పడతాయని అంటున్నాయి. అందుకే ఈ రాష్ట్రాలలో ఇప్పటికీ 5 ఏళ్లు నిండిన పిల్లలను ఒకటో తరగతిలో చేర్చడానికి అనుమతిస్తున్నారు. మరోవైపు కేరళ తమ విద్యా చట్టాలు, సామాజిక పరిస్థితుల ఆధారంగా పాత నిబంధనల వైపే మొగ్గుచూపుతోంది. కేంద్రం మాత్రం విద్యార్థులందరికీ దేశవ్యాప్తంగా ఒకే వయస్సు ప్రమాణం ఉండాలని అంటోంది. ఇక దిల్లీ, రాజస్థాన్ తదితర రాష్ట్రాల్లో దీనిపై ఇంకా స్పష్టమైన ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది.

శాస్త్రీయ కోణంలో ఆలోచిస్తే!

బాలబాలికలను ఒకటో తరగతిలో చేర్చడానికి 6 ఏళ్ల నిబంధన విధించడం వెనుక శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. చిన్న వయస్సులోనే (అంటే 5 ఏళ్లకే) పిల్లలను ఫార్మల్ స్కూలింగ్లో చేర్పించడం వల్ల వారి మెదడుపై తీవ్రమైన ఒత్తిడి పడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. 6 ఏళ్ల వయస్సు అనేది పిల్లల్లో సంజ్ఞానాత్మక అభివృద్ధికి సరైన సమయం. ఈ వయస్సులోనే అక్షరాలను, సంఖ్యలను, సామాజిక నైపుణ్యాలను గ్రహించే సామర్థ్యం పిల్లల్లో పెరుగుతుంది.

వయస్సు తేడా వల్ల వచ్చే సమస్యలు విద్య అభ్యసించడానికి అర్హమైన వయస్సు విషయంలో దేశవ్యాప్తంగా ఒకే నిబంధన లేకపోతే అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా తల్లిదండ్రులు ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వలస వెళ్లినప్పుడు లేదా ఉద్యోగులు బదిలీ అయినప్పుడు, పిల్లల వయస్సు, క్లాసుల మధ్య తేడాలు వచ్చే అవకాశం ఉంది. భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీ పరీక్షలు (, వంటివి) రాసేటప్పుడు వయస్సు పరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. పిల్లల ప్రాథమిక విద్య ఫౌండేషనల్ స్టేజ్లోనే బలహీనంగా మారుతుంది. అంటే విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకోవడంలో బాగా ఇబ్బంది పడతారు.ఇదిలా ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు పలుమార్లు రిమైండర్లు పంపింది. ఒకటో తరగతి ప్రవేశాలకు 6 ఏళ్ల వయస్సును తప్పనిసరి చేయడం అనేది కేవలం పరిపాలనా పరమైన నిర్ణయం మాత్రమే కాదు, అది విద్యార్థుల మానసిక ఆరోగ్యానికి సంబంధించిన అంశమని పేర్కొంది.

# సార్క్ కూటమి స్ఫూర్తి సజీవం

- మా దుఃఖాన్ని దక్షిణాసియా దేశాలు పంచుకోవడమే సంకేతం
- బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి యూనస్



దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం (సార్క్) స్ఫూర్తి సజీవంగానే ఉందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి, ప్రధాన సలహాదారు మహ్మద్ యూనస్ అన్నారు. మాజీ ప్రధానమంత్రి ఖలీదా జియా అంత్యక్రియల వేళ తమ దుఃఖాన్ని పంచుకోవడానికి దక్షిణాసియా దేశాలు కలిసి రావడమే అందుకు సంకేతమని ఆయన అన్నారు.2025 సంవత్సరంలో న్యూయార్క్లో జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశాల సందర్భంగా సార్క్ దేశాల ప్రభుత్వాధినేతల అనధికారిక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి తాను చేసిన ప్రయత్నాన్ని యూనస్ గుర్తు చేసుకున్నారు. కనీసం 5 నిమిషాలైనా సార్క్ దేశాల నేతలను సమావేశపర్చేందుకు తాను ఆనాడు ప్రయత్నించానని ఆయన తెలిపారు. దక్షిణాసియాలోని దాదాపు 2 బిలియన్ల మంది ప్రజలకు అర్థవంతమైన వేదికగా సార్క్ పునరుజ్జీవనాన్ని పొందగలదనే ఆశాభావాన్ని యూనస్ వ్యక్తం చేశారు.

యూనస్ కార్యాలయం సోషల్ మీడియా పోస్ట్ మూడుసార్లు ప్రధానమంత్రి, ప్రపంచంలో రెండో మహిళా ముస్లిం ప్రభుత్వాధినేతగా పేరుగాంచిన ఖలీదా జియాకు సార్క్ దేశాలు చూపిన గౌరవాన్ని చూసి మహ్మద్ యూనస్ తీవ్రంగా చలించిపోయారంటూ ఆయన అధికారిక కార్యాలయం సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేసింది. జియా అంత్యక్రియల కోసం దక్షిణాసియా దేశాల నుంచి ఢాకాకు వచ్చిన నేతలతో జరిగిన సమావేశాల సందర్భంగా, సార్క్ను పునరుద్ధరించాల్సిన అవసరాన్ని పదే పదే యూనస్ నొక్కిచెప్పారని వెల్లడించింది. సార్క్ కూటమి పునరుద్ధరణ దిశగా ప్రయత్నాలను మొదలుపెట్టాలని సూచించారని తెలిపింది. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సహా దక్షిణాసియా వ్యాప్తంగా ఉన్న దేశాల అగ్ర నేతలు బుధవారం ఢాకాలో జరిగిన జియా అంత్యక్రియలకు హాజరైన విషయాన్ని యూనస్ కార్యాలయం గుర్తుచేసింది.

**ఆ సమావేశాల్లో యూనస్ కీలక వ్యాఖ్యలు**

బుధవారం ఢాకాలో జరిగిన ఖలీదా జియా అంత్యక్రియల్లో మనం నిజమైన సార్క్ స్ఫూర్తిని చూశాం. సార్క్ స్ఫూర్తి ఇంకా సజీవంగానే ఉంది అని మాల్దీవుల ఉన్నత విద్య, కార్మిక, నైపుణ్యాల అభివృద్ధి శాఖ మంత్రి అలీ హైదర్ అహ్మద్తో జరిగిన సమావేశంలో మహ్మద్ యూనస్ అన్నారు. సార్క్ యాక్షన్లో ఉంది అని శ్రీలంక విదేశాంగ మంత్రి విజిత హెరాత్తో జరిగిన సమావేశంలో ఆయన వ్యాఖ్యానించారు. మేం మా దుఃఖాన్ని మీతో కలిసి పంచుకున్నాం అని హెరాత్తో యూనస్ చెప్పారు.

**సార్క్ బలోపేతంలో ఖలీదా జియా ముఖ్య పాత్ర**

బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి ఖలీదా జియా వయసు 80 ఏళ్లు. ఆమె దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఢాకాలో తుదిశ్వాస విడిచారు. 2005లో బంగ్లాదేశ్లోని ఢాకా వేదికగా సార్క్ సదస్సు జరిగింది. ఆ సమావేశానికి నాటి భారత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హాజరయ్యారు. ఆ సమయంలో బంగ్లాదేశ్ ప్రధానిగా ఉన్న ఖలీదా జియాతో మన్మోహన్ సింగ్ భేటీ అయ్యారు. 2002లో నేపాల్లోని ఖాట్మండులో జరిగిన సార్క్ సదస్సులోనూ ఖలీదా జియా పాల్గొన్నారు. సార్క్ కూటమి ఆవశ్యకతకు ఆమె ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చేది. ఈ కూటమి బలోపేతానికి జియా చాలా కృషి చేశారు. ఈనేపథ్యంలో బుధవారం ఢాకాలో నిర్వహించిన జియా అంత్యక్రియల్లో భారత విదేశాంగ మంత్రి జైశంకర్, మాల్దీవుల కేంద్ర మంత్రి అలీ హైదర్ అహ్మద్, శ్రీలంక విదేశాంగ మంత్రి విజిత హెరాత్, పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ స్పీకర్ సర్దార్ అయాజ్ సాదిఖ్, నేపాల్ విదేశాంగ మంత్రి బాల నంద శర్మ హాజరయ్యారు.

# నీరు కాదు- విషం పంపిణీ

- ఇందౌర్లో కలుషిత నీరు ఘటనపై స్పందించిన రాహుల్
- ఎక్స్ వేదికగా బీజేపీ సర్కార్పై మండిపడుతూ వ్యాఖ్యలు
- పేదలు ఎప్పుడు మరణించినా మోదీ మాత్రం మౌనంగానే ఉంటారని విమర్శలు



న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్లోని ఇందౌర్లో కలుషిత నీరు తాగి పలువురు మృతి చెందడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. అక్కడి పరిపాలన కుంభకరు?డిలా నిద్రపోతోందని మండిపడ్డారు. ఇందౌర్ ప్రజలకు నీరు కాకుండా, విషాన్ని పంపిణీ చేస్తోందని బీజేపీ నేతృత్వంలో ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మురికిగా, దుర్వాసన వస్తోన్న నీటిపై గతంలో ప్రజలు పదేపదే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

బీజేపీపై రాహుల్ విమర్శలు "ఇందౌర్లో నీరు కాదు. కేవలం విషాన్ని పంపిణీ చేస్తోంది. అదే సమయంలో అక్కడి పరిపాలన కుంభకరు?డిలా నిద్రపోతోంది. దీంతో ఇంటింటా విషాదం అలుముకుంది. పేదలు నిస్సహాయంగా ఉండిపోయారు. దీనికి తోడు బీజేపీ నాయకుల అహంకారపూరిత ప్రకటనలు. బాధిత కుటుంబాలకు ఓదార్పు అవసరం. ప్రభుత్వం దానికి బదులుగా అహంకారాన్ని ప్రదర్శిస్తోంది. మురికిగా, దుర్వాసనతో కూడిన నీటిపై గతంలో ప్రజలు పదేపదే ఫిర్యాదు చేశారు. అయినా ఎందుకు పట్టించుకోలేదు? మురుగు నీరు తాగునీటిలో ఎలా కలిసింది? అలాంటి నీటి సరఫరాను సకాలంలో ఎందుకు నిలిపివేయలేదు? బాధ్యులైన అధికారులు, నాయకులపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారు?" అని రాహుల్ గాంధీ ఎక్స్లో పోస్ట్ చేశారు.అలాగే ఇందౌర్లో జరిగిన నీటి కాలుష్యం ఘటనకు మధ్యప్రదేశ్లోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఇది పరిపాలన, జవాబుదారీతనంలో వైఫల్యం అని ఆరోపించారు. ఒక ప్రాంతంలో దగ్గు సిరప్కు సంబంధించిన మరణాలు, మరోచోట ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎలుకల వల్ల పిల్లలు చనిపోవడం, ఇప్పుడు మురుగునీరు కలిసిన తాగునీటి వల్ల మరణాలు సంభవించాయని విమర్శించారు.మధ్యప్రదేశ్ దుష్పరిపాలనకు కేంద్రంగా మారిందని ఎద్దేవా చేశారు. పేదలు చనిపోయిన ప్రతిసారీ ప్రధాని నరేంద్ర మోదీ మౌనంగా ఉంటారని అన్నారు. "ఇవి ఉచితాల గురించి అడిగిన ప్రశ్నలు కావు. జవాబుదారీతనం కోసం చేస్తున్న డిమాండ్లు. స్వచ్ఛమైన నీరు ఎవరి దయ కాదు. పరిశుభ్రమైన నీరు పొందడం ప్రజల హక్కు. ఈ హక్కును కాలరాసిన బీజేపీ నేతృత్వంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం, అధికారులు ఈ ఘటనకు పూర్తిగా బాధ్యత వహించాలి. మధ్యప్రదేశ్ ఇప్పుడు దుష్పరిపాలనకు కేంద్రంగా మారింది" అని బీజేపీ సర్కార్ పై రాహుల్ మండిపడ్డారు.

# వాట్సాప్లో 'న్యాయ సేతు'

- సామాన్యుడి ముంగిట ఉచిత న్యాయ సేవలు
- ఇకపై కోర్టులు, లాయర్ల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా చర్యలు
- 'సులభ న్యాయం' అనే నినాదంతో ఈ - ప్లాట్ ఫారమ్ రూపకల్పన
- ప్రారంభించిన కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్



న్యూఢిల్లీ : దేశంలోని సామాన్య పౌరులకు న్యాయ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'న్యాయ సేతు' పేరుతో సరికొత్త డిజిటల్ విప్లవానికి నాంది పలికింది. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ సేవలను అధికారికంగా ప్రారంభించారు. చట్టపరమైన చిక్కులు, సందేహాల నివృత్తి కోసం ఇకపై కోర్టులు, లాయర్ల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా.. కేవలం ఒక 'వాట్సాప్' సందేశం ద్వారా పరిష్కారం లభించేలా ఈ విధానాన్ని రూపొందించారు. "చట్టపరమైన సహాయం ఇప్పుడు ఒక సందేశం దూరంలో ఉంది" అని మంత్రి ఈ సందరరేగా అభివరి?ంచారు.స్మార్ట్ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా 'సులభ న్యాయం' అనే నినాదంతో ఈ ప్లాట్ఫారమ్ను తీర్చిదిద్దారు. వినియోగదారులు తమ మొబైల్ నంబర్ను ధృవీకరించుకోవడం ద్వారా ఈ ఏకీకృత ఇంటర్ఫేస్ లోకి ప్రవేశించవచ్చు. ఇందులో అమర్చిన అత్యాధునిక 'స్మార్ట్ నావిగేషన్' సిస్టమ్ ద్వారా వినియోగదారులు తమ సమస్యను సులభంగా వివరించగలుగుతారు. క్లిష్టమైన సమస్యలకు నిపుణులైన న్యాయవాదుల నుంచి వేగంగా, కచ్చితమైన ప్రొఫెషనల్ సలహాలు పొందే వెసులుబాటు ఇందులో కల్పించారు. దేశంలోని చివరి వ్యక్తికి కూడా న్యాయం అందాలనే రాజ్యాంగ సూర్తితో ఈ 'న్యాయ సేతు'ను అందుబాటులోకి తెచ్చారు. గతంలో ప్రొఫెషనల్ లీగల్ ఎయిడ్ పొందడం ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా ఉండేది. కానీ ఈ కొత్త విధానం ద్వారా ఆర్థిక స్తోమతతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడు నాణ్యమైన న్యాయ సలహాలను ఉచితంగా పొందవచ్చు. ముఖ్యంగా కోర్టు మెట్లెక్కాలంటే భయపడే వారికి, మహిళలు, వృద్ధులు మరియు చట్టాలపై అవగాహన లేని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు, తమ హక్కుల గురించి తెలుసుకోవడానికి ఇది ఒక వరంగా మారనుంది.ఈ వేదిక ద్వారా ప్రభుత్వ పథకాలు, చట్టపరమైన హక్కులు, సివిల్, క్రిమినల్ కేసులకు సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని పౌరులు తమ అరచేతిలో పొందవచ్చు. అనధికారిక మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా నిపుణుల సాయం అందడం వల్ల పారదర్శకత పెరుగుతుంది. డిజిటల్ ఇండియాలో 'న్యాయ సేతు' ఒక కీలక మైలురాయిగా నిలవనుందని, భవిష్యత్తులో సామాన్యుడికి న్యాయం పొందే ప్రక్రియను ఇది మరింత సులభతరం చేస్తుందని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# బంగ్లాదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం

- యూనస్పై షేక్ హసీనా సంచలన వ్యాఖ్యలు
- అక్రమ దోపిడీదారులు దేశ ప్రజలను బందీలుగా చేసుకున్నారని ఆగ్రహం
- అవినీతి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం దేశాన్ని చీకట్లోకి నెట్టేసిందని మండిపాటు

న్యూఢిల్లీ బంగ్లాదేశ్లో ఉస్మాన్ హదీ ని హత్య చేయడంతో అక్కడి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఈ హత్య వెనుక యూనస్ ప్రభుత్వం హస్తం ఉందని ఇటీవల హదీ సోదరుడు ఆరోపించడం దుమారం రేపింది. దీంతో అధికారంలో ఉన్న తాత్కాలిక ప్రభుత్వానికి కూడా నిరసన సెగ తగులుతోంది. ఇలాంటి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంతో తాజాగా దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం బంగ్లాదేశ్ను అంధకారంలోకి నెట్టేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాన్ని నాశనం చేసేందుకు కుట్రలు పన్నిన వాళ్ల ముఖాలు బహిర్గతమయ్యాయని విమర్శించారు. అక్రమ దోపిడీదారులు దేశ ప్రజలను బందీలుగా చేసుకున్నారని విమర్శించారు. యూనస్ ప్రభుత్వం అవినీతి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం దేశాన్ని చీకట్లోకి నెట్టేసిందని మండిపడ్డారు. విదేశీ పెట్టుబడిదారుల అభద్రతాభావం, ఉద్రిక్తతల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని ఆరోపించారు.ఇకనైనా పరిస్థితులు మరింత దిగజారకుండా జాగ్రత్త పడాలని సూచనలు చేశారు. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టిన పిలుపునిచ్చారు.




# వైద్య విద్యార్థుల్లో ఆత్మహత్యల నియంత్రణకు ప్రత్యేక శిక్షణ

● క్యూపీఆర్ ఇండియా సంస్థతో ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఒప్పందం ● దేశంలోనే తొలిసారి ఏపీలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం ● రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైద్య విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆత్మహత్యలను తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. అమెరికాకు చెందిన "క్వశ్చన్, పర్స్యూవేడ్ రిఫర్ ఇన్స్టిట్యూట్ ఇండియా (క్యూపీఆర్ ఐ) సంస్థతో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శుక్రవారం ఒప్పందాన్ని చేసుకుంది. దీని ప్రకారం.. ఎంబీబీఎస్ లో ప్రథమ సంవత్సరం (2025-26)లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో చేరిన విద్యార్థుల్లో మానసిక వికాసం పెంపొందింపచేసేందుకు, ఒత్తిడిని పారదోలేందుకు, ఆత్మహత్య ఆలోచనల నుంచి బయటపడేలా కళాశాలల వారీగా ఎంపికచేసిన తేదీల్లో శిక్షణ ఇవ్వనున్నారు. వైద్య విద్యార్థుల విషయంలో ఒప్పందం జరగడం దేశంలోనే తొలిసారి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుందోనని వివిధ అధ్యయనాల్లో తేలినట్లు చెప్పారు. అందుకు అనుగుణంగానే ప్రథమ సంవత్సరం విద్యార్థుల్లో మానసిక వికాసం కోసం చర్యలు చేపట్టామని తెలిపారు.

**వైద్యారోగ్య కార్యదర్శి సమక్షంలో ఒప్పందం**

విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ సమక్షంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై......అమెరికాలోని 'అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ సంస్థకు చెందిన ప్రవాస భారతీయురాలు, చిన్నపిల్లల మానసిక వైద్య నిపుణులు డాక్టర్ అపర? ఉప్పల 'ఈజ్' (ఎమోషనల్ అసెస్మెంటు ఆఫ్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేటర్స్)కు డైరెక్టర్ గా ఉన్నారు. ఈమె సమన్వయకర్తగా కూపీఆర్ ఇండియా సంస్థ ద్వారా విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఒప్పంద కార్యక్రమంలో కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులకు 2025-26 నుండి ఐదేళ్లపాటు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. ప్రైవేట్ వైద్య కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఇచ్చే శిక్షణ నిమిత్తం అయ్యే వ్యయాన్ని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ భరిస్తుందని చెప్పారు.

**వైద్య విద్యార్తుల్లో మానసిక ఒత్తిడి ఉన్నట్లు అధ్యయనాల్లో వెల్లడి**

జాతీయ వైద్య కమిషన్ 2024లో నిర్వహించిన అధ్యయనంలో ఎంబీబీఎస్ విద్యార్థుల్లో 16.2%, పీజీ విద్యార్థుల్లో 31.2% మందిలో ఆత్మహత్యలు చేసుకోవాలన్న ఆలోచన ఉందని గుర్తించారు. అలాగే.. 19% యూజీ విద్యార్థులు, 41% పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ఇతరుల సహాయాన్ని తీసుకోవడానికి కూడా ఇష్టపడడం లేదని వెల్లడైంది. మానసిక రుగ్మతలు కలిగిన వారు యూజీలో 27.8%, పీజీలో 15% మంది చొప్పున ఉన్నట్లు ఎన్ఎంసీకి చెందిన నేషనల్ టాస్క్ ఫోర్స్ ఆన్ మెంటల్ హెల్త్ అండ్ వెల్-బీయింగ్ ఆఫ్ మెడికల్ స్టూడెంట్స్ నివేదిక (2024) పేర్కొంది.

**కళాశాలల వారీగా శిక్షణ**

"అమెరికాకు చెందిన డాక్టర్ అపర? గత మూడేళ్ల నుంచి తన సేవలను రాష్ట్రంలో కొనసాగిస్తున్నారని వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ అన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా గతంలో శిక్షణ ఇప్పించామన్నారు. "అడపాదడపా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కూడా మానసిక ఒత్తిడి తగ్గించే కార్యక్రమాలు జరిగాయి. ఇకమీదట అధికారికంగా ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. విద్యార్థులతో నేరుగా మానసిక వైద్య నిపుణులు సమావేశమై వారిలో సందేహాల్ని నివృత్తి చేస్తారు. ప్రశ్నావళి ద్వారా విద్యార్థుల మానసిక స్థితిపై అంచనా వేసి, తదనుగుణంగా వారికి కౌన్సెలింగ్ ఇస్తారు. ప్రతి వైద్య కళాశాలలో ఎంపికచేసే ఒక సమన్వయకర్త ద్వారా శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు మేలుచేకూర్చేలా నిర్వహిస్తాం" అని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి తెలిపారు. ఒప్పంద కార్యక్రమంలో కూసీఆర్ ఇండియా ముఖ్య ప్రతినిధి మార్ప్ల, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నేడు కొండగట్టుకు పవన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం దర్శించుకోనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మంజూరు చేసిన నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఈ సందరరేగా శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 10.30 గంటల నుంచి 11.30 గంటల మధ్య కార్యక్రమాలు జరుగనున్నాయి. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్, ఆలయ అధికారులు, అర్చకులతో మాట్లాడారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వసతి, దీక్ష విరమణ సౌకర్యాల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశం ఆయన దృష్టికి వచ్చింది. దీక్ష విరమణ మండపం, విశ్రాంతి గదులతో కూడిన సత్రం అవసరమని అధికారులు కోరగా, ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి పవన్ కళ్యాణ్ తీసుకువెళ్లగా సానుకూల స్పందన లభించింది. అనంతరం టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడుతో చర్చలు జరిపారు. ఫలితంగా టీటీడీ బోర్డు రూ.35.19 కోట్ల నిధుల మంజూరుకు అంగీకరించింది. ఈ నిధులతో కొండగట్టు క్షేత్రంలో ఒకేసారి సుమారు 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించుకునేలా దీక్ష విరమణ మండపం, 96 గదులతో కూడిన సత్రం నిర్మించనున్నారు. ఈ నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన జరగనుంది. భక్తులకు అవసరమైన వసతి, విశ్రాంతి సౌకర్యాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు, ఏపీ శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీటీడీ బోర్డు సభ్యులు ఆనందసాయి, మహేందర్ రెడ్డి, టీటీడీ ఎల్ఏసీ ఛైర్మన్ ఎన్. శంకర్ గౌడ్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొననున్నారు. అలయ అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలతో పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. అలాగే ఇటీవల జరిగిన తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన ప్రజాప్రతినిధులతో కూడా సమావేశం జరుగుతుంది. ఈ సమావేశాలను కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో ఏర్పాటు చేశారు.

# రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు

● 21 లక్షల మందికి కొత్త పాస్ బుక్‌లు ● హక్కుదారులు లేకుండా జగన్ ఫొటోలు వేసుకున్నాడు ● జగన్ తుగ్లక్ చర్యలతో వ్యవస్థల్ని నాశనం చేశాడు ● రీ సర్వే పూర్తయిన అందరికీ కొత్త పట్టదారు పాస్ పుస్తకాలు ● పీ4తో సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గుతాయి ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి - రాజముద్రతో 21 లక్షల మందికి నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని జే.పంగలూరు మండలం, తూర్పు తక్కెళ్లపాడులో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. ముందుగా రూ.20 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలును మంత్రి ప్రారంభించారు. అనంతరం ముప్పవరం క్యాంప్ కార్యాలయంలో 147 మంది లబ్ధిదారులకు రూ.1.40 కోట్లు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆ తరువాత రీ సర్వే పూర్తయిన అర్హులైన లబ్ధిదారులకు రాజముద్రతో ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఆయన అందించారు. ఈ సందరరేగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., రీ సర్వే పూర్తయిన 17,000 మందికి అద్దంకి నియోజకవర్గ పరిధిలో కొత్త పాస్ పుస్తకాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. తర,తరాల ఆస్తులకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలపై తండ్రి ఫొటో ఉండాలని లేకుంటే రాజముద్ర ఉండాలన్నారు. ఇవేమీ కాకుండా అప్పటి వైసీపీ ప్రభుత్వ హయాంలో భూ హక్కుదారుల స్థానంలో జగన్ సొంత ఫొటోలు వేసుకున్నాడని విమర్శించారు. జగన్ బొమ్మ పట్టాదారు పుస్తకాలపై ఉండటం రాజ్యాంగ విరుద్ధమని, చట్టం కూడా ఒప్పుకోదని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. నియమ, నిబంధనలను ఉల్లంఘించబట్టే జగన్ రెడ్డిని ప్రజలు గద్దె దించారని తెలిపారు. ప్రచార పిచ్చితో సొంత బొమ్మలు వేసుకుని., దేశంలో ఎవరూ చేయని తుగ్లక్ పనులు జగన్ చేశారని చెప్పారు. రాజ్యాంగ విరుద్ధంగా వ్యవస్థల్ని కూడా నాశనం చేశారని విమర్శించారు. జగన్ అనాలోచిత చర్యలతో ఇప్పుడు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల ముద్రణకు ఎంతో వ్యయం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతలు ప్రజాధనాన్ని వృథా చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి అధికారం చేపట్టిన తరువాత ఎంత ఖర్చు అయినా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. జగన్ చేసిన తప్పుల్ని సరిదిద్దుతున్నామన్నారు. రీ సర్వే పూర్తి అయిన అందరికీ., రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తామని మంత్రి ప్రకటించారు. రీ సర్వే సమయంలో అప్రమత్తంగా ఉండి, అందరూ ఉన్నప్పుడే రీ సర్వే చేయించుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, ఆ తరువాత ప్రజలందరూ తమకు సమానమేనని స్పష్టం చేశారు. లిసీఎస్ఆర్ నిధులతో 20 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం....లి దాతల (సీఎస్ఆర్ నిధులు) సహాయంతోనే అద్దంకి నియోజక వర్గ పరిధిలో సుమారు 20కిపైగా కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. సీఎం చంద్రబాబు ప్రవేశ పెట్టిన పీ4 కార్యక్రమం ద్వారా సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గుతాయని మంత్రి పునరుదాటించారు. అద్దంకి ప్రజలకు బాపట్ల దూరమవుతుందని లోకేష్ పాదయాత్ర సందరరేగా ఆయన దృష్టికి తీసుకు రావడంతో, కూటమి ఏర్పడిన ఏడాదిన్నరలోనే ప్రకాశం జిల్లాలో అద్దంకిని కలిపారని మంత్రి తెలిపారు. అదే విధంగా 2012 నుంచి అద్దంకి రెవిన్యూ డివిజన్ కోసం పోరాడుతుంటే సీఎం చంద్రబాబు ఇచ్చారని చెప్పారు. తూర్పు తక్కెళ్లపాడులో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. దీనికి తోడు మరో రూ. 20 లక్షలనూ సీసీ రోడ్లకు కేటాయించామన్నారు. అదే విధంగా రూ.37.70 లక్షలతో తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తామని వెల్లడించారు. అదే విధంగా తక్కెళ్లపాడు స్మశాన వాటికకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని వెంటనే కేటాయించాలని అద్దంకి ఆర్డీఓను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. లికష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు....లి పార్టీ కష్టకాలంతో పాటు అవసరమైన అన్ని సమయాల్లోనూ వెన్నంటి నిలిచిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను మంత్రి గొట్టిపాటి అభినందించారు. 52 మందికి ఉత్తమ కార్యకర్త అవార్డుతో సత్కరించారు. కష్టపడే కార్యకర్తలే తెలుగుదేశానికి మూల స్తంభాలని ఆయన స్పష్టం చేశారు. కష్టకాలంలో తోడుండే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుందన్నారు. దీనికి ఇటువంటి కార్యక్రమాలే నిదర్శనం అన్నారు. అనంతరం గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి ఈ సందరరేగా ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలతో పాటు ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరాన్ని విద్యార్థుల భవిష్యత్తుకు

# అంకితం చేసిన ఇద్దరు కలెక్టర్లు





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో జనవరి 1ను సాధారణ శుభాకాంక్షలకే పరిమితం చేయకుండా, విద్యార్థులకు నేరుగా ఉపయోగపడే కార్యక్రమాలుగా మలిచిన ఇద్దరు జిల్లా కలెక్టర్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, కృషా? జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నూతన సంవత్సరాన్ని ప్రజోపయోగ దిశగా మలిచిన తీరును సీఎం ప్రశంసించారు. పల్నాడు జిల్లాలో నూతన సంవత్సర సందరరేగా కలెక్టర్ కృతికా శుక్లాకు శుభాకాంక్షలు తెలిపే విధానం అందరికీ ఆదర్శంగా నిలిచింది. బొకేలు, శాలువాలు, స్వీట్లు వంటి సంప్రదాయ బహుమతుల స్థానంలో అధికారులు, సిబ్బంది విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, నోటుబుక్స్, విద్యా సామగ్రిని అందజేశారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మొత్తం 1300 నోటు పుస్తకాలు, 275 విద్యా సంబంధిత పుస్తకాలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే గ్రంథాలు, డిక్షనరీలు, పెద్ద బాలశిక్ష వంటి పుస్తకాలను కలెక్టర్‌కు న్యూ ఇయర్ కానుకగా అందించారు. ఈ కార్యక్రమంపై కలెక్టర్ కృతికా శుక్లా ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ పుస్తకాలను వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థులకు, అలాగే గ్రంథాలయానికి అందజేస్తామని వెల్లడించారు. కృతికా శుక్లాకు ఇది తొలి ప్రశంస కాదని అధికారులు చెబుతున్నారు. గతంలోనూ ఆమె చేపట్టిన ప్రజోపయోగ కార్యక్రమాలు, ముఖ్యంగా విద్య, సంక్షేమ రంగాల్లో తీసుకున్న వినూత్న నిర?యాలకు ఉప ముఖ్యమంత్రి నుంచి కూడా అభినందనలు అందుకున్న సందరాేలు ఉన్నాయి. రాష్ట్రానికి చెందిన అధికారి కాకపోయినా, ఇక్కడి సమస్యలు పూర్తిగా తెలుసుకోవడానికి ఆమె తెలుగుభాషను పూర్తిగా నేర్చుకున్నారు. వారి అవసరాలను గుర్తించి, పరిపాలనను ప్రజల జీవితాలతో అనుసంధానం చేసే ఆమె విధానం అప్పట్లో ఉప ముఖ్యమంత్రి దృష్టిని ఆకర్షించి ప్రశంసలకు కారణమైంది. అదే క్రమంలో ఇప్పుడు నూతన సంవత్సరాన్ని విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా మలచడం ద్వారా మరోసారి రాష్ట్రస్థాయిలో గుర్తింపు దక్కింది. కృషా? జిల్లాలోనూ ఇదే తరహా వినూత్న ఆలోచన అమలైంది. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ న్యూ ఇయర్ సందరరేగా అనవసర ఖర్చులు చేయకుండా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని ముందుగానే సూచించారు. ఆయన పిలుపును స్ఫూర్తిగా తీసుకున్న జిల్లా అధికారులు, సిబ్బంది బాలికల వసతిగృహాల్లో అవసరమైన శానిటరీ నాప్కిన్ ఇన్సినరేటర్లు, చిన్న బల్లలు వంటి వస్తువులను సమకూర్చారు. బాలికల ఆరోగ్యం, చదువుకు తోడ్పడేలా చేసిన ఈ కార్యక్రమం నూతన సంవత్సర సందేశానికి నిజమైన అర్థం చేకూర్చిందని ప్రశంసలు అందుకుంటోంది. పల్నాడు, కృషా? జిల్లాల్లో జనవరి 1న జరిగిన ఈ కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా స్పందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆరాటంగా కాకుండా, విద్యార్థులకు ఉపయోగపడేలా మలిచిన ఈ ఇద్దరు కలెక్టర్ల ఆలోచన అభినందనీయమని తెలిపారు. ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేసినట్లు సీఎం కార్యాలయం వెల్లడించింది. నూతన సంవత్సరాన్ని సేవా భావంతో ప్రారంభిస్తే, అదే రాష్ట్రాభివృద్ధికి పునాది అవుతుందనే సందేశాన్ని ఈ ఇద్దరు కలెక్టర్లు స్పష్టంగా చాటిచెప్పారు.

# నదీజలాల వివాదాలకు చెక్




● తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పరిష్కారానికి కమిటీ ● కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో ఏర్పాటు ● సభ్యులుగా రెండు రాష్ట్రాల జలవనరులశాఖ ఉన్నతాధికారులు ● కృష్ణా, గోదావరి బోర్డుల చైర్మన్లు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర?యం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృషా? నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు , చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, మరియు చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృషా? జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృషా? జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర?యాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృషా? నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు

# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర అవగాహన

## ఏజెన్సీల పనితీరుపై చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్ర అసంతృప్తి



అమరావతి - స్వఛ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ స్వరా?ంధ్ర స్వఛారేధ్ర అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్న ఏజెన్సీల పనితీరుపై చైర్మన్ పట్టాభిరామ్ అసంతృప్తి అమరావతి: స్వఛారేధ్ర విజన్-2047లో భాగంగా రాష్ట్రంలో పారిశుద్ధ్యానికి సంబంధించి అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు మునిసిపల్, పంచాయతీ సిబ్బందికి, వివిధ సంస్థల వారికి, విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే ఏజెన్సీల పనితీరుపై స్వఛ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అమరావతిలోని తన కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ శుక్రవారం ఉదయం, సాయంత్రం ఏఐఐఎల్ఎస్జీ( ఆలిండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్), వాష్ ఇన్స్టిట్యూట్ ఏజెన్సీలవారితో వేరువేరుగా సమావేశమై ఇప్పటి వరకు జరిగిన కార్యక్రమాలను సమీక్షించారు. తాము 13 జిల్లాలలోని 70 మునిసిపాలిటీలలో మూడు ఫేజులుగా సీబీ, ఐఈసీ(కెపాసిటీ బిల్డింగ్, ఇనార్మేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్) కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏఐఐఎల్ఎస్జీ ఏజన్సీ రీజినల్ డైరెక్టర్ వి.చలపతి రాజ్ చెప్పారు. మన్యం, విజయనగరం, కృష?, శ్రీకాకుళం, చిత్తూరు, బాపట్ల, నెల్లూరు, పల్నాడు, ఎన్టీఆర్, అన్నమయ్య, ప్రకాశం, తిరుపతి, కడప జిల్లాలలో తాము అవగాహన కల్పించేవారిని 12 కేటగిరీలుగా విభజించినట్లు చైర్మన్ కు వివరించారు. ఇప్పటి వరకు 42 మునిసిపాలిటీలలో 86 ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా 4,562 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. మునిసిపాలిటీలు, పాఠశాలల్లో పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం... వంటి విషయాలలో శిక్షణ ఇచ్చి, వారికి అవగాహన కల్పించినట్లు వివరించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి, వారికి బహుమతులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. స్వఛారేధ్ర విజన్-2047లో భాగంగా తాము 13 జిల్లాలలోని 9 కార్పొరేషన్లు, 38 మునిసిపాలిటీలు, 10 నగర పంచాయతీలలో ట్రైనింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వాష్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శశాంక్ వివరించారు. శిక్షణ పొందేవారిని వార్డు స్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు 10 కేటగిరీలుగా విభజించి శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఆయా రంగాలలో ప్రావీణ్యత కలిగిన వారితో శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. చైర్మన్ పట్టాభిరామ్ సూచనలు నాలుగు నెలల్లో జరిగిన శిక్షణా కార్యక్రమాల తీరుపై కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఫొటోల వంటి కార్యక్రమాల ద్వారా మనల్ని మనం మోసం చేసుకోవద్దని హితవు పలికారు. ఫలితాలపై దృష్టి సారించాలన్నారు. కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నందున, అందుకు తగిన ఫలితాలు కనిపించాలని చెప్పారు. స్వఛారేధ్ర కార్యక్రమాలను సమర్థవంతంగా అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు చేపట్టవలసిన కార్యక్రమాల గురించి దిశానిర్దేశం చేశారు. శిక్షణ పొందినవారికి ఎంతవరకు అవగాహన అయిందో కూడా తెలుసుకోవాలని, వారి అవగాహనా సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి, శిక్షణ తర్వాత వారికి పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. పరీక్షలో అధిక మార్కులు వచ్చిన వారికి బహుమతులు కూడా ఇవ్వాలన్నారు. స్వఛారేధ్ర లక్ష్యాలు, పారిశుద్ధ్యంపై మనం ప్రచారం చేసే అంశాలు ప్రజల్లోకి వెళ్లాలంటే మనం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కళాకారుల ద్వారా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. అలాగే, సోషల్ మీడియా ద్వారా ప్రజలను ప్రభావితం చేసేవారితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి వారిని కూడా ఉపయోగించుకోవాలన్నారు. హోటల్స్, ట్రేడర్స్... వంటి ఇతర వ్యాపార సంస్థల అసోసియేషన్ల వారిని సమావేశపరిచి, వారి ద్వారా కూడా మన లక్ష్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యా సంస్థలు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, పదవీ విరమణ చేసినవారు, వివిధ సేవాదళాల ద్వారా కూడా పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే, వ్యర్థ పదార్థాల ద్వారా డబ్బు సంపాదించే మార్గాలను మహిళలకు తెలిసే విధంగా వివరించాలన్నారు. ఏజన్సీలు భవిష్యత్ ప్రణాళికలు, పూర్తి డేటాతో పక్కాగా రూపొందించుకోవాలని చెప్పారు. ఈ సమీక్షా సమావేశాల్లో స్వఛారేధ్ర కార్పొరేషన్ సీఓఓ దశరథరామి రెడ్డి, ఏఐఐఎల్ఎస్జీ ఏజన్సీ ప్రాజెక్ట్ మేనేజర్ సీహెచ్ .రాజేష్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్. వెంకటేశ్వరరావు, నోడల్ ఆఫీసర్ ఏ.శివన్నారాయణ, వాష్ ఇన్స్టిట్యూట్ అధికారులు పాల్గొన్నారు.

## 6 లైన్లుగా మచిలీపట్నం, విజయవాడ

# జాతీయ రహదారి



అమరావతి ఏపీలో ప్రస్తుతం కూటమి సర్కార్ ప్రతిష్టాత్మ కంగా తీసుకుని చేపడుతున్న ప్రాజెక్టుల్లో మచిలీపట్నం పోర్టు కూడా ఒకటి. ఈ పోర్టు నిర్మాణాన్ని ప్రస్తుతం శరవేగంగా చేపడుతున్న ప్రభుత్వం ఇవాళ తాజా అప్డేట్ ఇచ్చింది. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కొల్లు రవీంద్ర కీలక ప్రకటన చేశారు. కృష్ణాజిల్లాలో ఇవాళ ఎంపీ బాలశౌరితో కలిసి పర్యటించిన ఆయన ఈ మేరకు బందరు పోర్టుపై ప్రకటన చేశారు. మచిలీపట్నం పోర్టు ఏడాదిలో పూర్తి కాబోతున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉందన్నారు. దాదాపు రూ.400 కోట్లతో పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు ఎక్కడ ఫ్లైఓవర్, అండర్ పాసులు ఉండాలో అధికారులు ప్రణాళికలు వేస్తున్నారని, మచిలీపట్నం, విజయవాడ జాతీయ రహదారిని 6 లైన్లుగా విస్తరించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. ఇందుకోసం రూ. 2వేల కోట్లు ఖర్చవుతాయని అంచనా వేశామన్నారు. అలాగే ఔటర్ రింగ్ రోడ్డుకు కూడా ప్రతిపాదన చేసినట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. విజయవాడ నుంచి గోశాల వరకు రోడ్డు విస్తరణ చేయాలని భావిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. దీంతో పాటు కృష్ణాజిల్లాలోని పలు రహదారులపైనా అప్ డేట్ ఇచ్చారు. పెడన, గుడివాడ ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో హైవేకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలు ఇచ్చినట్లు తెలిపారు. కత్తిపూడి-ఒంగోలు జాతీయ రహదారి 350 కిలోమీటర్లు ఉంటుందని, దీనికి తీర ప్రాంత గ్రామాలు తాళ్లపాలెం, గిలకలదిండి, కోడూరు ప్రాంతాలను కలపాలని ఎమ్మెల్యేలు కోరుతున్నట్లు తెలిపారు. అలాగే పామర్రు నుంచి చల్లపల్లి రోడ్డును పీఎం గతి శక్తి ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేసిన ఒక ఆసక్తికరమైన ట్వీట్ సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భారతదేశం 2025-26 ఆర్థిక సంవత్సర మొత్తం పెట్టుబ డులలో ఆంధ్రప్రదేశ్ వాటా ఏకంగా 25.3 శాతంగా ఉంది! ఏపీ కేవలం ఇతరులతో పోటీ పడటం లేదు.. అందరికంటే ముందు దూసుకుపోతోంది అంటూ ఆయన పేర్కొన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే ఇదేనని, పెట్టుబడి దారులు ఏపీని ఎంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నారా లోకేష్ ఈ ట్వీట్ చేయ డానికి ప్రధాన కారణం ఫోర్బ్స్ ఇండియా, సెంటర్ ఫర్ మానిట రింగ్ ఇండి యన్ ఎకానమీ వెల్లడించిన తాజా గణాంకాలు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు ఆకర్షించిన పెటు ్టబడులను విశ్లేషించిన ఈ నివేది కల ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశం మొత్తానికి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనల్లో నాలుగో వంతు వాటా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దక్కాయి. ఇది రాష్ట్ర పారిశ్రామికాభి వృద్ధిలో ఒక చారిత్రాత్మక విజయంగా ప్రభుత్వం భావిస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ఇన్వెస్టర్లలో గొప్ప నమ్మకాన్ని కలిగించింది. గతంలో కేవలం అనుమతులకే పరిమితమైన ఈజ్ ఆఫ్ డూ యింగ్ బిజినెస్ స్థానంలో, ఇప్పుడు అనుమతులతో పాటు పరిశ్రమల స్థాపనలో వేగాన్ని జోడించడం వల్ల గూగుల్, రిలయన్స్, అదానీ, రాయ్‌డెన్ ఇన్ఫోటెక్ వంటి దిగ్గజ సంస్థలు వేల కోట్ల పెట్టుబడులతో ఏపీకి క్యూ కడుతున్నాయి. ముఖ్యంగా డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, ఐటీ రంగాల్లో ఏపీ అగ్రగామిగా నిలవడం ఈ గణాంకాల ద్వారా స్పష్టమవు తోందని నారా లోకేష్ చెబుతున్నారు.



# ఖమేనీ ఖేల్ ఖతం



## అంతర్యుద్ధాలతో తగలబడుతున్న ఇరాన్ దేశమంతటా పాకుతున్న నిరసన జ్వాలలు

**ఇరాన్ చరిత్రలో ఇది అత్యంత క్లిష్టమైన సమయం అని చెప్పాలి. అమెరికా ఆంక్షలు ఒకవైపు, ఇజ్రాయెల్ భయం మరోవైపు ఇరాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇరాన్‌లో ప్రజా ఆగ్రహం ఎటువైపు దారితీయనుంది..? ఉరిమి ఉరిమి మంగళం మీదపడ్డట్లు.. ఈ ఆగ్రహ జ్వాలలు.. సుప్రీం లీడర్ కిందకు నీళ్లు తెస్తాయా..? ఏళ్లకు ఏళ్లుగా ఇరాన్‌ను ఏలుతున్న ఖమేనీ.. పని ఖతమేనా..? ఇరాన్‌లో ఆగ్రహ జ్వాలల వెనుక అమెరికా, ఇజ్రాయెల్ నిఘా సంస్థల హస్తముందా..? వీటన్నింటికీ తోడు అంతర్గత తిరుగుబాటు.. ఈ పరిస్థితుల్లో..ఇరాన్ నియంతృత్వ పాలనకు ముగింపు పలుకుతుందా లేదా అన్న విషయం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

**ఒకప్పుడు చమురు సంపదతో తులతూగిన దేశం.. నేడు ఆకలితో అల్లాడుతోంది. ఆకాశాన్నంటుతున్న ధరలు, పాతాళానికి పడిపోయిన కరెన్సీ విలువతో.. ఆ దేశ ప్రజల కడుపుమండింది. వారి సహనం కట్టలు తెంచుకుని.. రోడ్లపైకి చేరింది. తిరుగుబాటు రూపంలో విస్ఫోటనంగా మారి..ఇరాన్‌ను దహించివేస్తోంది. నిరసన జ్వాలలు ఇరాన్ సరిహద్దులను దాటుతున్నాయి. అంతర్యుద్ధంతో అట్టుడుకుతోన్న ఇరాన్‌పై ప్రత్యేక కథనం.**

**తెహ్రాన్ గ్రాండ్ బజార్‌లో నిరసన జ్వాలలు :**
ఇరాన్ అగ్నిగుండంగా మారింది. దశాబ్దాల నియంతృత్వం, పాతాళానికి పడిపోయిన ఆర్థిక వ్యవస్థ, ఆకలి కేకల మధ్య ఆ దేశ ప్రజలు వీధులకెక్కారు. గత నెల 28న తెహ్రాన్ గ్రాండ్ బజార్‌లో మొదలైన నిరసన జ్వాలలు, దేశంలోని 31 ప్రావిన్స్‌లలో 21 ప్రాంతాలకు దావాగ్నిలా వ్యాపించాయి. నిరసనలు తీవ్రం కావడంతో ప్రభుత్వం గత్యంతరం లేక పబ్లిక్ హాలిడే ప్రకటించి దేశాన్ని షట్‌డౌన్ చేసింది.

**50 శాతం దాటిన ద్రవ్యోల్బణం :**
ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ ఊహించని విధంగా దిగజారడమే ఈ విస్ఫోటనానికి ప్రధాన కారణం గా తెలుస్తోంది. 2015లో ఒక డాలరుకు 32 వేల రియాల్స్‌గా ఉన్న విలువ.. నేడు ఏకంగా 1.38 మిలియన్ల స్థాయికి పడిపోయింది. ఇరాన్ ఎక్కువగా దిగుమతులపై ఆధారపడటం, ఆర్థిక ఆంక్షల కారణంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. ద్రవ్యోల్బణం 50 శాతం దాటడంతో సామాన్యుడికి బతుకు భారమైంది. సగటు ఉద్యోగి నెల సంపాదన కేవలం 100 డాలర్లకు పడిపోయింది. ఈ సొమ్ము కనీసం ఆహారం కొనుగోలుకే సరిపోవడం లేదు. ఆర్థిక సంక్షోభం వల్ల ఇరాన్‌లో ఆహార పదార్థాల ధరలు 72 శాతం, ఆరోగ్య సంబంధిత వస్తువుల రేట్లు 50 శాతం పెరిగాయి. ఇంధన ధరల పెంపు, పన్నుల పెంపు ప్రతిపాదనలు ప్రజలపై మరింత భారాన్ని పెంచాయి. దీనికి తోడు 2026 బడ్జెట్‌లో పన్నును ప్రభుత్వం 62శాతానికి పెంచింది. దీంతో ప్రభుత్వ చర్యలపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది తమను నిట్టనిలువునా దోచుకోవడమేనని విమర్శిస్తూ.. రోడ్లపైకి చేరి ఆందోళనల్లో పాల్గొంటున్నారు.

### మహ్సా అమినీ మరణం తర్వాత ప్రజా విప్లవం



2022లో మహ్సా అమినీ మరణం తర్వాత ఇరాన్ ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రజా విప్లవం ఇదే. ప్రభుత్వం ఆంక్షలతో అణచివేయాలని చూస్తున్నా, ఆర్థిక కష్టాల్లో ఉన్న ప్రజలు మాత్రం చావో రేవో తేల్చుకోవడానికి సిద్ధమైనట్లు కనిపిస్తోంది. ప్రజాగ్రహంతో ఇరాన్‌లో పరిస్థితి ప్రస్తుతం గందరగోళంగా ఉంది. ఆహారం, ఔషధాలు, తాగునీరు వంటి కనీస అవసరాలు తీరని స్థితిలో ప్రజలు రోడ్లపైకి వచ్చి తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరసన జ్వాలలు.. ఇరాన్ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే సరికొత్త విప్లవానికి దారితీస్తుందా ? లేదా అనేది వేచి చూడాలి.

**ఆందోళనల్లో పాల్గొన్న 10 విశ్వవిద్యాలయాల విద్యార్థులు**
టెహ్రాన్‌లోని గ్రాండ్ బజార్ ఇరాన్ ఆర్థిక జీవనాడి. గత నెల 28వ తేదీన ఇక్కడి వ్యాపారులు షట్టర్లు మూసివేసి రోడ్లపైకి రావడంతో దేశం ఒక్కసారిగా స్తంభించిపోయింది. 1979లో ఇరాన్ రాజరికాన్ని కూల్చివేసి ఇస్లామిక్ విప్లవం రావడానికి ఈ గ్రాండ్ బజార్ సమ్మెలే నాంది పలికాయి. ఇప్పుడు మళ్ళీ అదే పునరావృతమవుతుండటంతో పాలకుల్లో వణుకు మొదలైంది. నిరసనలు కేవలం టెహ్రాన్‌కే పరిమితం కాకుండా కరాజ్, హమేదాన్, ఖెష్మ్, ఇస్ఫహాన్, షిరాజ్ వంటి ప్రధాన నగరాలకు విస్తరించాయి. సుమారు 10 విశ్వవిద్యాలయాల విద్యార్థులు చదువును పక్కనపెట్టి ఆందోళనల్లో భాగస్వామ్యులయ్యారు. కేవలం ఆర్థిక ఇబ్బందులతో మొదలైన ఈ ఉద్యమం ఇప్పుడు రాజకీయ విప్లవంగా మారింది. నిరసనకారులు నేరుగా సుప్రీం లీడర్ ఖమేనీని లక్ష్యం చేసుకుని డౌన్ విత్ ది డిక్టేటర్, డౌన్ విత్ ఖమేనీ అంటూ నినదిస్తున్నారు. నియంతలకు మరణశిక్ష విధించాలంటూ ప్రజలు నేరుగా దేశ నాయకత్వానికి వ్యతిరేకంగా గళమెత్తుతున్నారు.

**రాజీనామా చేసిన మహమ్మద్ రెజా ఫర్జిన్**
ఆర్థిక పరిస్థితి చేయిదాటడంతో సెంట్రల్ బ్యాంకు గవర్నర్ మహమ్మద్ రెజా ఫర్జిన్ రాజీనామా చేశారు. ఆయన స్థానంలో అబ్దుల్ నాజర్ హెమ్మతిని ప్రభుత్వం నియమించింది. అయితే, గతంలో విఫలమైన విధానాలు అమలు చేశారని పార్లమెంటు చేత తొలగించబడిన హెమ్మతిని మళ్ళీ నియమించడంపై ప్రజలు మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**ఇరాన్ ప్రభుత్వ ద్వంద్వ వ్యూహం**
నిరసన జ్వాలలతో రగులుతున్న ఇరాన్‌లో ప్రభుత్వం.. ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఒకవైపు ఆందోళనకారుల డిమాండ్లను వింటామని చెబుతూనే, మరోవైపు శాంతి భద్రతల పేరుతో కఠిన చర్యలకు ఉపక్రమిస్తోంది. ప్రజా విప్లవాన్ని అణచివేసేందుకు పాలకుల వద్ద ఉన్న క్యారెట్ అండ్ స్టిక్ వ్యూహం అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. దేశంలో నెలకొన్న అశాంతిపై ఇరాన్ ప్రాసిక్యూటర్ జనరల్ మహమ్మద్ మోవహెది-ఆజాద్ కీలక ప్రకటన చేశారు. నిరసనకారులు పరిధి దాటవద్దంటూ ఆయన గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు తమ ఆర్థిక ఇబ్బందులపై శాంతియుతం గా నిరసనలు తెలిపితే తమకేమి ఇబ్బంది లేదంటూనే వార్నింగ్ ఇస్తున్నారు. నిరసనల పేరుతో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసినా, ప్రజా జీవనానికి విఘాతం కలిగించినా లేదా భద్రతా దళాలపై దాడులకు దిగినా తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లితే చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు.

**ప్రజలకు నచ్చ చెబుతున్న అధ్యక్షుడు పెజెష్కియాన్**
ప్రభుత్వం ఆందోళనకారులను చర్చలకు పిలిచినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఒకవైపు అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రజల కోపాన్ని చల్లార్చే ప్రయత్నం చేస్తుండగా, మరోవైపు విప్లవ దళాలు వీధుల్లో భారీగా మోహరించాయి. ఇప్పటికే పలు నగరాల్లో టియర్ గ్యాస్ ప్రయోగాలు, లాఠీఛార్జీలు జరుగుతున్నాయి. ఇంటర్నెట్ సేవలను అడ్డుకోవడం ద్వారా సమాచార మార్పిడిని నియంత్రించే ప్రయత్నం కూడా జరుగుతోంది.

**విదేశీ నిఘా సంస్థల కుట్ర**
ప్రభుత్వ అనుకూల మీడియా ఈ నిరసనలను విదేశీ నిఘా సంస్థల కుట్రగా అభివరి?స్తోంది. విదేశీ నిఘా సంస్థలు ఇరాన్ అంతర్గత భద్రతను దెబ్బతీసేందుకు సామాన్యులను పావులుగా వాడుకుంటున్నాయని ప్రభుత్వ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఆరోపణల ద్వారా నిరసనకారులను దేశద్రోహులుగా ముద్ర వేసి, మరింత కఠినంగా అణచివేసేందుకు ప్రభుత్వం మార్గం సుగమం చేసుకుంటున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

**వీధుల్లో ఎగిసిపడుతున్న జనాగ్రహం.. అమెరికా విధిస్తున్న ఉక్కిరిబిక్కిరి**
ఇరాన్ ప్రస్తుతం త్రిముఖ పోరాటాన్ని ఎదుర్కొంటోంది. ఒకవైపు వీధుల్లో ఎగిసిపడుతున్న జనాగ్రహం, మరోవైపు అమెరికా విధిస్తున్న ఉక్కిరిబిక్కిరి చేసే ఆంక్షలు, ఇంకోవైపు ఇజ్రాయెల్‌తో యుద్ధం తెచ్చిన విధ్వంసం. ఈ పరిణామాలు 86 ఏళ్ల సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అధికారానికి ముప్పుగా పరిణమించాయనే ప్రచారం అంతర్జాతీయ స్థాయిలో ఊపందుకుంది. ఇరాన్ ఆర్థిక వెన్నెముకను విరిచేయడంలో అమెరికా ఆంక్షలు కీలక పాత్ర పోషించాయని చెప్పాలి. డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న కఠిన నిర?యాల వల్ల ఏ దేశం కూడా ఇరాన్ నుంచి చమురు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఇది ఇరాన్ ఆదాయ మార్గాలను మూసివేసింది. ఇరానీ బ్యాంకులు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో సంబంధం లేకుండా అమెరికా ట్రెజరీ శాఖ ఆంక్షలు విధించింది. దీనివల్ల ఇరాన్ క్రమంగా ఆర్థికంగా బలహీనపడింది. ప్రస్తుతం వీధుల్లో చెలరేగుతున్న నిరసనలకు ట్రంప్ హయాంలో తీసుకున్న ఆర్థిక నిర?యాలే పరోక్ష కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

అశాంతాని రేకెత్తించడంలో మొసాద్ కీలకం
ఇరాన్‌లో చెలరేగుతున్న నిరసనలు, ప్రజా ఆగ్రహం వెనుక అమెరికా, ఇజ్రాయెల్ నిఘా సంస్థల ప్రమేయం ఉందన్న చర్చ అంతర్జాతీయ రాజకీయాల్లో కూడా హాట్ టాపిక్‌గా మారింది. ఇరాన్ ప్రభుత్వం కూడా ఈ ఆరోపణలను బలంగా వినిపిస్తోంది. ఇరాన్ ప్రావిన్సుల్లో అశాంతిని రేకెత్తించడానికి ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొసాద్ నిరసనకారులకు సాంకేతిక సాయం, నిధులు, ఆయుధాలను అందిస్తోందని ఇరాన్ ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. మొసాద్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఇరానియన్లను ఉద్దేశించి మేము మీతో ఉన్నాం.. రోడ్లపైకి రండి అంటూ పర్షియన్ భాషలో సందేశాలు పంపడం చర్చనీయాంశమైంది.

**కరెన్సీ పతనం, పెరిగిన నిత్యావసరాల ధరలు**
అమెరికా విధించిన కఠినమైన ఆర్థిక ఆంక్షల వల్ల ఇరాన్ కరెన్సీ పతనమై, నిత్యావసరాల ధరలు పెరిగాయి. ఈఆర్థిక ఇబ్బందులే ప్రజలను రోడ్లపైకి తెచ్చాయంటున్నారు విశ్లేషకులు. అమెరికా నేరుగా నిరసనల్లో పాల్గొనకపోయినా, ప్రజలు తిరగబడే పరిస్థితులను కల్పించడంలో కీలక పాత్ర పోషించింది. ఇరాన్ ప్రభుత్వ సమాచార వ్యవస్థలను, టీవీ ఛానళ్లను హ్యాక్ చేసి ప్రజలను రెచ్చగొట్టేలా ఇవిఏ సైబర్ కార్యకలాపాలు నిర్వహిస్తోందన్న వాదనలు ఉన్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ సంస్థలు నిరసనకారులకు ఇంటర్నెట్ సదుపాయం కల్పించడం, ప్రభుత్వ కమ్యూనికేషన్లను అడ్డుకోవడం ద్వారా ఉద్యమానికి పరోక్షంగా సహకరిస్తున్నాయని ఇరాన్ నిఘా వర్గాలు ఆరోపిస్తున్నాయి.



**ఖమేనీ సామ్రాజ్యానికి చరమగీతం..?**
ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్లు.. ఈ నిరసన జ్వాలలు.. ఖమేనీ సీటు కిందకు నీళ్లు తెచ్చేలా కనిపిస్తున్ఆనయి. గడిచిన మూడు దశాబ్దాలుగా తిరుగులేని శక్తిగా ఉన్న అయతుల్లా అలీ ఖమేనీ ఇప్పుడు తన కెరీర్‌లోనే అత్యంత క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ప్రజాగ్రహ జ్వాలలు ఖమేనీ సామ్రాజ్యానికి చరమగీతం పాడే సూచలున్నాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఖమేనీ వయస్సు 86 ఏళ్లు. ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు అంతర్జాతీయ నిఘా వర్గాలు భావిస్తున్నాయి. అయితే రివల్యూషనరీ గార్డ్స్, భద్రతా సంస్థలు, మతపరమైన సంస్థల్లో ఖమేనీకి బలమైన పట్టు ఉంది. ఆయన పదవిలో ఉన్నంత వరకు ప్రభుత్వం కూలే అవకాశం కనిపించడం లేదు. కానీ నూరు గొడ్లను తిన్న రాబంధు.. ఒక్క గాలి వానకు కూలినట్లు.. ప్రజలు తలచుకుంటే.. ఎంతటి బలమైన ప్రభుత్వం అయినా కూలిపోవాల్సిందే. ఈ క్రమంలో ప్రజల నిరసన జ్వాలలు.. ఖమేనీ నియంతృత్వాన్ని కాల్చివేస్తాయని అంచనా వేస్తున్నారు.

### ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం



గతేడాది ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరిగిన 12 రోజుల యుద్ధం ఇరాన్ ఆత్మవిశ్వాసాన్ని నామరూపాలు లేకుండా చేసింది. ప్రపంచం మొత్తం మూడో ప్రపంచ యుద్ధం వస్తుందని భయపడిన వేళ, ఇజ్రాయెల్ తన అధునాతన వాయుసేనతో ఇరాన్ గుండెకాయ లాంటి అణు కేంద్రాలను ఛిన్నాభిన్నం చేసింది. ఇజ్రాయెల్ చేపట్టిన ఆపరేషన్ రైజింగ్ లయన్ ప్రధానంగా ఇరాన్ అణ్వాయుధ తయారీని అడ్డుకోవడమే లక్ష్యంగా సాగింది. ఇరాన్ అత్యంత భద్రంగా భావించే ఫోర్డో, నటాంజ్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ క్షిపణులు విరుచుకుపడ్డాయి. అమెరికా సరఫరా చేసిన బంకర్ బస్టర్ బాంబులతో భూగర్భంలో ఉన్న కీలక యంత్రాలను ధ్వంసం చేశారు. ఈ దాడుల వల్ల ఇరాన్ అణు కార్యక్రమం కనీసం రెండు నుంచి మూడు ఏళ్లు వెనక్కి నెట్టబడింది. కేవలం ఆస్తులు మాత్రమే కాదు, ఇరాన్ మేధో సంపత్తిని కూడా ఇజ్రాయెల్ దెబ్బతీసింది.

**ప్రజలపై అణిచివేత**
ఇరాన్ ప్రభుత్వం కూడా ఆందోళనకారులతో చర్చలు జరుపేందుకు ప్రయత్నాలు చేస్తోంది. అలాగే నిరసనాకారులను అణిచివేసేందుకు రెడీ అవుతోంది. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే తగిన విధంగా స్పందిస్తామని ఇరాన్ ప్రాసిక్యూటర్ జనరల్ మహమ్మద్ మోవహెది ఆజాద్ హెచ్చరికలు జారీ చేశారు. శాంతియుతంగా ఆందోళనలు చేస్తే ఇబ్బంది లేదని అన్నారు. మరోవైపు ఇరాన్‌లో జరుగుతున్న ఆందోళనల వెనుక విదేశీ నిఘా సంస్థల పాత్ర ఉందని ప్రభుత్వ వర్గాలు ఆరోపణలు చేస్తున్నాయి.

**ఖమేనీ తర్వాత ఎవరు ?**
ఇదిలాఉండగా 2025లో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరిగిన యుద్ధం కూడా ఇరాన్‌కు భారీ దెబ్బ తగిలింది. ఇజ్రాయెల్ దాడుల వల్ల ఇరాన్ రక్షణ వ్యవస్థ, అణు కేంద్రాలు ధ్వంసమయ్యాయి. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి లాంటి వారు ఖమేనీ ఇక ఉనికిలో ఉండకూడదని బహిరంగంగా వ్యాఖ్యానించడం సంచలనం రేపింది. మరోవైపు ఖమేనీకి ప్రస్తుతం 86 ఏళ్లు. ఆయన అనారోగ్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఖమేనీ తర్వాత అధికారం ఎవరికి వస్తుందనే దానిపై కూడా ఇరాన్ పాలకుల మధ్య అంతర్గత పోరు కొనసాగుతోంది. ఇరాన్‌లో నిరసనలు తీవ్రతరమైతే ఖమేనీ అధికారం నుంచి తప్పుకునే ఛాన్స్ ఉందని పలువురు నిపుణులు చెబుతున్నారు. మరోవైపు ఖమేనీ ప్రభుత్వాన్ని పడుగొట్టడం సాధ్యం కాదని.. అక్కడున్న భద్రతా సంస్థలు, మతపరమైన సంస్థల్లో ఆయనకు బలమైన సపోర్ట్ ఉందని మరికొందరు వాదిస్తున్నారు.



# 2026లో బిజీగా భారత్




భారత జట్టు 2026లో అత్యంత బిజీగా గడపనుంది, ఎందుకంటే వారు ఏడాది పొడవునా టోర్నమెంట్లలో ఆడతారు. జట్టు యొక్క మొదటి పెద్ద ప్రచారం ఫిబ్రవరి 7 నుండి జరగబోయే 2026 టీ20 ప్రపంచ కప్లో ఉంటుంది. జట్టు న్యూజిలాండ్ మరియు ఇంగ్లాండ్తో కీలకమైన సిరీస్లలో కూడా ఆడనుంది.2026 సంవత్సరంలో భారతదేశం ఆడే మ్యాచ్ల జాబితా క్రింద ఇవ్వబడిందిన్యూజిలాండ్ సిరీస్ భారత్ ఐదు టీ20లు మరియు మూడు వన్డేల కోసం బ్లాక్క్యాప్స్కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ పర్యటన జనవరి 11న ప్రారంభమై జనవరి 31న ముగుస్తుంది.టీ20 ప్రపంచ కప్ 2026 భారత్ 10 సంవత్సరాల విరామం తర్వాత టీ20 ప్రపంచ కప్కు ఆతిథ్యం ఇవ్వనుంది. టీ20 ప్రపంచ కప్ ఫిబ్రవరి 7న ప్రారంభమవుతుంది మరియు ఈ టోర్నమెంట్ ఫైనల్ మార్చి 8న జరుగుతుంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ తమ టైటిల్ను నిలబెట్టుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఆఫ్ఘనిస్తాన్తో వన్డే సిరీస్ మరియు ఇంగ్లాండ్తో వైట్-బాల్ సిరీస్ ఆఫ్ఘనిస్తాన్ ఒక టెస్ట్ మరియు మూడు వన్డేల కోసం భారతదేశంలో పర్యటించనుంది. అయితే, దీనికి సంబంధించిన షెడ్యూల్ ఇంకా విడుదల కాలేదు.భారత్ ఐదు టీ20లు మరియు మూడు వన్డేలతో కూడిన సిరీస్ కోసం ఇంగ్లాండ్ గడ్డపై అడుగుపెట్టనుంది. ఈ పర్యటన జూలై 1న ప్రారంభమై, చివరి మ్యాచ్ జూలై 19న జరుగుతుంది. శ్రీలంకతో మరియు ఆఫ్ఘనిస్తాన్తో మరో సిరీస్ ఇంగ్లాండ్తో సిరీస్ తర్వాత, భారత్ రెండు టెస్ట్ మ్యాచ్ల కోసం శ్రీలంకలో పర్యటించనుంది, అయితే మ్యాచ్ల తేదీలు ఇంకా వెల్లడి కాలేదు. ఆ తర్వాత, భారత్ ఆ సంవత్సరంలో రెండవసారి ఆఫ్ఘనిస్తాన్తో ఆడనుంది.ఆసియా క్రీడలు మరియు వెస్టిండీస్తో స్వదేశీ సిరీస్ సెప్టెంబర్ 9 నుండి ప్రారంభమయ్యే ఆసియా క్రీడలలో కూడా భారత్ పాల్గొంటుంది, అయితే భారత్ సాధారణంగా ఈ టోర్నమెంట్లో తమ ద్వితీయ శ్రేణి జట్టును పంపుతుంది. గత ఎడిషన్లో, జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్గా వ్యవహరించాడు. న్యూజిలాండ్కు భారత్ పర్యటన మరియు శ్రీలంక సిరీస్తో ముగింపుభారత్ రెండు టెస్ట్ మ్యాచ్లు మరియు మూడు వన్డేల కోసం న్యూజిలాండ్లో పర్యటించనుంది.

ఈ సిరీస్ నవంబర్ నెలలో జరుగుతుంది.చివరగా, జట్టు ఆ సంవత్సరంలో తమ చివరి సిరీస్ను శ్రీలంకతో ఆడుతుంది, ఇందులో మూడు వన్డేలు మరియు మూడు టీ20లు ఉంటాయి.



# కీపర్ రేస్‌లో పంత్



న్యూజిలాండ్ వన్డే సిరీస్ కోసం భారత క్రికెట్ జట్టు ఎంపిక రిషబ్ పంత్కు చాలా కీలకం కానుంది. జనవరి 11న ప్రారంభమయ్యే న్యూజిలాండ్తో మూడు వన్డేల సిరీస్లో ఈ స్టార్ వికెట్ కీపర్-బ్యాటర్ స్థానంలో ఇషాన్ కిషన్కు అవకాశం లభిస్తుందని పలు నివేదికలు అంచనా వేశాయి. పంత్ తన వన్డే కెరీర్ను అక్టోబర్ 2018లో ప్రారంభించాడు. అప్పటి నుండి, అతను 31 వన్డేలు ఆడాడు, చివరి మ్యాచ్ ఆగస్టు 2024లో శ్రీలంకపై ఆడాడు. ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో రిషబ్ పంత్ ఫామ్ నిలకడగా లేదు, నాలుగు మ్యాచ్లలో కేవలం ఒక అర్ధ సెంచరీ మాత్రమే చేశాడు. కానీ గత 18 నెలల్లో ఒక్క వన్డే మ్యాచ్ కూడా ఆడకుండానే రాబోయే న్యూజిలాండ్ సిరీస్ నుండి అతన్ని తప్పిస్తే, అజిత్ అగార్కర్ నేత ృత్వంలోని కమిటీ తీసుకున్న ఈ నిర?యం కొంత కఠినమైనదిగా పరిగణించబడవచ్చు. బీసీసీఐ సెలెక్టర్లు శనివారం బ్లాక్ క్యాప్స్తో సిరీస్ కోసం జట్టును ప్రకటించనున్నారు, మరియు పంత్ ఎంపిక ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

"భారత జట్టు యాజమాన్యంలో కనీసం ఒక సభ్యుడికి పంత్ యొక్క అధిక రిస్క్, అధిక ప్రతిఫలం ఇచ్చే బ్యాటింగ్ శైలి సరిగ్గా నచ్చదని, అతను మరింత సాంప్రదాయ పద్ధతిలో బ్యాటింగ్ చేయాలని కోరుకుంటున్నారని అందరికీ తెలిసిన విషయమే," అని పీటీఐ వార్తా సంస్థ ఒక నివేదికలో పేర్కొంది. కానీ రెండో వికెట్ కీపర్కు సరైన అవకాశం ఇవ్వకుండానే జట్టు నుండి తప్పిస్తే, స్పష్టమైన సమాధానాలు లేకుండా మరిన్ని ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది," అని ఆ నివేదిక జోడించింది. 2025లో, పంత్ ఒక్క వన్డే కూడా ఆడలేదు, అయినప్పటికీ అతను ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో మరియు గత నెలలో దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్లో కూడా భాగమయ్యాడు. స్పెషలిస్ట్ ఓపెనర్ అయిన రుతురాజ్ గైక్వాడ్ను నెం. 4 స్థానంలో ప్రయత్నించినప్పటికీ, పంత్ మూడు మ్యాచ్లలోనూ బెంచ్కే పరిమితమయ్యాడు. 2018లో అరంగేట్రం చేసినప్పటి నుండి పంత్ కేవలం 31 వన్డేలు మాత్రమే ఆడాడు. దీనిని దురద ృష్టం లేదా అతని బ్యాటింగ్ తత్వశాస్త్రం అనండి – అతనికి రెండు వేర్వేరు దశలలో స్థిరమైన అవకాశాలు లభించాయి. జూన్ 30, 2019 మరియు జనవరి 14, 2020 మధ్య అతను 11 మ్యాచ్లు ఆడాడు, ఆ తర్వాత కోవిడ్-19 మహమ్మారి అంతరాయం కలిగించింది. కోవిడ్ తర్వాత అతని ఉత్తమ దశ వచ్చింది, మార్చి 26, 2021 మరియు నవంబర్ 30, 2022 మధ్య 15 వన్డేలు ఆడాడు, ఆ తర్వాత అతను ఒక భయంకరమైన కారు ప్రమాదానికి గురయ్యాడు. యాద ృచ్ఛికంగా, ఈ దశలో అతను 15 ఇన్నింగ్స్లలో ఒక సెంచరీ, రెండు 75-ప్లస్ స్కోర్లు మరియు ఒక 85 పరుగులు చేశాడు.కానీ 2024లో ప్రమాదం తర్వాత తిరిగి వచ్చినప్పటి నుండి, అతను కొలంబోలో కేవలం ఒకే ఒక వన్డే ఆడాడు, అది కూడా యాద ృచ్ఛికంగా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్కు మొదటి బాధ్యత.విజయ్ హజారే ట్రోఫీలో నాలుగు మ్యాచ్లలో పంత్ కేవలం ఒకే ఒక చెప్పుకోదగ్గ స్కోరు (70) చేయడం అతనికి ఏమాత్రం సహాయపడలేదు, అదే సమయంలో ఈ సీజన్లో సంచలనం స ృష్టిస్తున్న ఇషాన్ కిషన్, మధ్య వరుసలో బ్యాటింగ్ చేస్తూ కరా?టకతో జరిగిన జార?ండ్ తొలి మ్యాచ్లో 14 సిక్సర్లు బాదాడు.ధ్రువ్ జురెల్ కూడా ఉత్తరప్రదేశ్ తరపున ఒక 'డాడీ హండ్రెడ్' సాధించాడు మరియు గత సిరీస్లో వన్డే జట్టులో భాగంగా ఉన్నాడు.అయితే, బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో ఢిల్లీ ఆడిన పిచ్లను బ్యాటింగ్కు స్వర్గధామాలు అని కచ్చితంగా చెప్పలేం, అయినప్పటికీ 20లలోపు అవుట్ కావడానికి అది సాకు కాదు. కానీ ఒకసారి ఆగి దాని ప్రభావం గురించి ఆలోచిస్తే, పంత్ ఇప్పటికీ జురెల్ కంటే కొన్ని మెట్లు పైనే ఉన్నాడు.15 మంది సభ్యుల జట్టులో ముగ్గురు వికెట్ కీపర్లు ఉండటం ఒక విలాసంలా కనిపిస్తుంది, మరియు కేఎల్ రాహుల్ నంబర్ వన్ బ్యాటర్-కీపర్గా తన స్థానాన్ని పదిలం చేసుకున్నందున, పంత్ లేదా జురెల్ ఇద్దరికీ ఇంకా ఆడే అవకాశం రాకముందే, వారిలో ఒకరి స్థానంలో కిషన్ను ఎంపిక చేస్తారా లేదా అనేది చూడటం ఆసక్తికరంగా ఉంటుంది.

# జమ్మూలో హెల్మెట్ వివాదం



జమ్మూలో జరిగిన ఒక ప్రైవేట్ క్రికెట్ టోర్నమెంట్లో ఒక కాశ్మీరీ క్రికెటర్ తన హెల్మెట్పై పాలస్తీనా జెండాను ధరించి కనిపించడంతో జమ్మూ కాశ్మీర్ పోలీసులు ప్రాథమిక విచారణకు ఆదేశించారు. ఈ సంఘటన ఆన్లైన్లో తీవ్ర ఆగ్రహానికి మరియు రాజకీయ ప్రతిచర్యలకు దారితీసింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పుల్వామాలోని తంగిపునాకు చెందిన ఫుర్కాన్ ఉల్ హక్ అనే క్రికెటర్ గురువారం కేసీ డోర్, ముత్తిలో క్రికెట్ ఆడుతున్నప్పుడు తన హెల్మెట్పై పాలస్తీనా లోగోను ప్రదర్శించాడు."ఈ విషయం యొక్క సున్నితత్వం మరియు దాని వల్ల ప్రజా శాంతిభద్రతలకు కలగగల పరిణామాలను ద ృష్టిలో ఉంచుకుని, వాస్తవాలను, వ్యక్తి యొక్క ఉద్దేశాన్ని, నేపథ్యాన్ని మరియు ఏవైనా సాధ్యమయ్యే సంబంధాలను నిర్ధారించడానికి డొమానా పోలీస్ స్టేషన్లో సెక్షన్ 173(3) %దీమీూా% కింద 14 రోజుల ప్రాథమిక విచారణ ప్రారంభించబడింది," అని వారు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంఘటన గురించి తెలిసిన ఒక క్రికెటర్ మాట్లాడుతూ, జమ్మూలోని కేసీ స్పోర్ట్స్ క్లబ్లో జరుగుతున్న జమ్మూ కాశ్మీర్ ఛాంపియన్స్ లీగ్ (జేకేసీఎల్)లో ఫుర్కాన్ జమ్మూ ట్రైల్బ్లేజర్స్కు వ్యతిరేకంగా స్థానిక జట్టు జేకే11 తరపున ఆడుతున్నాడని చెప్పాడు. ఈ టోర్నమెంట్ డిసెంబర్ 29, 2025న ప్రారంభమైంది మరియు ఇది రాష్ట్ర క్రికెట్ సంస్థతో అధికారికంగా అనుబంధం కలిగి లేదు. మ్యాచ్ జరిగిన కొద్దిసేపటికే ఫుర్కాన్ హెల్మెట్ ధరించి ఉన్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో విస్త ృతంగా ప్రచారమైంది, ఇది జమ్మూలోని వినియోగదారుల నుండి తీవ్ర ప్రతిచర్యలకు మరియు ఆటగాడిపై చర్య తీసుకోవాలని డిమాండ్లకు దారితీసింది."ఆ వీడియో వెంటనే వైరల్ అయింది, మరియు జమ్మూలోని చాలా మంది నెటిజన్లు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు," అని టోర్నమెంట్కు సంబంధించిన ఒక క్రికెటర్ చెప్పాడు.ఆన్లైన్లో వ్యతిరేకత పెరగడంతో, జమ్మూ పోలీసులు క్రికెటర్ను మరియు టోర్నమెంట్ నిర్వాహకుడు జాహిద్ భట్ను విచారణ కోసం పిలిపించారు. మ్యాచ్ సమయంలో జెండాను ప్రదర్శించడం వెనుక ఉన్న పరిస్థితులు మరియు ఉద్దేశాన్ని తెలుసుకోవడానికి జమ్మూ రూరల్ పోలీసులు ఫుర్కాన్ను పిలిచారని పోలీసు అధికారులు తెలిపారు."ఈ చర్య వెనుక ఉన్న ఉద్దేశం మరియు సందర్భాన్ని నిర్ధారించడానికి ఆటగాడిని పిలిపించాము," అని ఒక పోలీసు అధికారి అన్నారు. "సరైన అనుమతులు తీసుకున్నారా లేదా అనే దానితో సహా ఈ సంఘటనలోని అన్ని కోణాలను మేము పరిశీలిస్తున్నాము మరియు నిర్వాహకుల పాత్రను కూడా చూస్తున్నాము."""ప్రస్తుతానికి క్రికెటర్ విచారణ పూర్తయిందిబీ తదుపరి విచారణ కొనసాగుతోంది," అని ఆ అధికారి తెలిపారు.చర్యల కోసం డిమాండ్లు పెరుగుతున్న నేపథ్యంలో, జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ (జేకేసీఏ) ఈ సంఘటన నుండి తమను తాము దూరం చేసుకుంది, ఈ టోర్నమెంట్తో లేదా సంబంధిత ఆటగాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది."జమ్మూ కాశ్మీర్ ఛాంపియన్స్ లీగ్ను జేకేసీఏ నిర్వహించడం లేదు, మరియు ఆ ఆటగాడు అసోసియేషన్తో అనుబంధం కలిగి లేడు," అని జేకేసీఏ అధికారి ఒకరు అన్నారు. "ఈ విషయంలో అసోసియేషన్ ఎలాంటి చర్యలు తీసుకునే ప్రసక్తే లేదు." ఈ సంఘటనపై రాజకీయంగా కూడా తీవ్ర స్పందన వచ్చింది. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మరియు జమ్మూ ఎమ్మెల్యే ఆర్ఎస్ పఠానియా ఈ ఎపిసోడ్ను "దురదృష్టకరమైనది" అని అభివరి?ంచారు మరియు రాజకీయ సందేశం కోసం క్రికెట్ మైదానాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు."కాశ్మీర్కు చెందిన ఒక స్థానిక క్రికెటర్ తన క్రికెట్ హెల్మెట్పై పాలస్తీనా జెండాను ధరించి కనిపించాడు" అని పఠానియా అన్నారు. "ఇది క్రీడను విధ్వంసక ఎజెండాను ప్రోత్సహించడానికి వేదికగా ఉపయోగించుకునే ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది లేదా భారతదేశం యొక్క అధికారిక వైఖరిని పూర్తిగా విస్మరించడాన్ని చూపిస్తుంది. ఈ విషయంపై వివరణాత్మక దర్యాప్తు నిర్వహించాలని మేము అధికారులను కోరుతున్నాము."

# సిటీ-సుందర్‌ల్యాండ్ డ్రా



గురువారం జరిగిన మ్యాచ్లో సన్డర్ల్యాండ్ అజేయంగా నిలిచిన రికార్డును 0-0తో డ్రా చేసుకోవడంలో విఫలమైన తర్వాత ప్రీమియర్ లీగ్లో అగ్రస్థానంలో ఉన్న ఆర్సెనల్ కంటే మాంచెస్టర్ సిటీ నాలుగు పాయింట్ల వెనుకబడి ఉంది, లివర్పూల్ కూడా లీడ్స్ చేతిలో ఉంది. 2026కి గోల్-పై ప్రారంభంలో, నాలుగు నూతన సంవత్సర దినోత్సవ మ్యాచ్లలో మూడు గోల్ లేకుండానే ముగిశాయి, ఎందుకంటే టోటెన్హామ్ కూడా థామస్ ఫ్రాంక్ బ్రెంట్ఫోర్డ్కు తిరిగి వచ్చినప్పుడు 0-0తో డ్రాగా ముగిసింది. 2025 ముగిసే వరకు సిటీ వరుసగా ఎనిమిది ఆటలను గెలిచింది మరియు గన్నర్స్తో అంతరాన్ని కేవలం రెండు పాయింట్లకు తగ్గించింది. కానీ క్షీణించిన సన్డర్ల్యాండ్పై అనేక అవకాశాలను స ృష్టించినప్పటికీ, మంగళవారం ఆర్సెనల్ మూడవ స్థానంలో ఉన్న ఆస్టన్ విల్లాను 4-1 తేడాతో కూల్చివేసినప్పటికీ వారు స్పందించలేకపోయారు.ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్లో బ్లాక్ క్యాట్స్ ఆరుగురు ఆటగాళ్లతో పాటు ప్రభావవంతమైన సెంటర్-బ్యాక్ డాన్ బల్లార్డ్ లేకుండా ఉన్నారు.బెర్నార్డో సిల్వా ఆరు నిమిషాల వ్యవధిలోనే ఆఫ్సైడ్ కారణంగా సిటీ గోల్ను తొలగించాడు.సుందర్ల్యాండ్ గోల్ కీపర్ రాబిన్ రోఫ్స్ స్ఫూర్తిదాయకమైన ఫామ్లో ఎర్లింగ్ హాలండ్ మరియు జోస్కో గ్వార్డియోల్లను తిరస్కరించగా, సావిన్హో అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు.కానీ సిటీ జట్టు తిరిగి టాప్లైన్కు చేరుకున్నప్పటి నుండి స్టేడియం ఆఫ్ లైట్లో 10 ఆటల్లో ఓడిపోకుండా తమ రికార్డును నిలబెట్టుకోవడంతో సిటీకి పురోగతి లభించలేదు."ఇది ఒక రహస్యం," అని సిటీ బాస్ పెప్ గార్డియోలా తన జట్టు గోల్ చేయలేకపోవడంపై అన్నారు. "మేము చాలా స ృష్టించాము, ముఖ్యంగా రెండవ భాగంలో."మేము విషయాన్ని అర్థం చేసుకున్నాము, ఇది చాలా దూరం (వెళ్లాలి)."ఆసీ్ల్తో గోల్-లెస్ డ్రాలో ద ృఢంగా ఉన్న లీడ్స్ను బద్దలు కొట్టడానికి ఇంగ్లీష్ ఛాంపియన్లు ఇబ్బంది పడుతున్నప్పుడు లివర్పూల్ బాస్ ఆర్నే స్లాట్ తన జట్టుకు "వ్యక్తిగత ప్రత్యేక క్షణాలు" లేకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశాడు.మొహమ్మద్ సలా మరియు అలెగ్జాండర్ ఇసాక్ లేకుండా రెడ్స్ దాడిలో దంతాలు లేకుండా ఉన్నారు మరియు చివరిలో గట్టి ఆఫ్సైడ్ కాల్ ద్వారా మాత్రమే ఓటమి నుండి తప్పించుకున్నారు.గత ఆరు ఆటలలో గోల్ చేసినప్పటికీ, డొమినిక్ కాల్వర్ట్-లెవిన్ బెంచ్పై ఆడటం ప్రారంభించాడు, డేనియల్ ఫార్కే శనివారం ఎల్లాండ్ రోడ్కు మాంచెస్టర్ యునైటెడ్ పర్యటనపై ఒక కన్ను వేసాడు.కాల్వర్ట్-లెవిన్ సమయానికి 10 నిమిషాల్లోనే ముందుకు సాగినప్పుడు తన స్కోరింగ్ పరంపరను విస్తరించాడని భావించాడు, కానీ చివరి డిఫెండర్ దాటి వెళ్ళాడు.డ్రా లీడ్స్ యొక్క అజేయ పరుగును ఆరు ఆటలకు పొడిగిస్తుంది మరియు బహిష్కరణ జోన్ నుండి ఏడు పాయింట్ల ఆధిక్యాన్ని తీసుకుంటుంది.నాల్గవ స్థానంలో ఉన్న లివర్పూల్ అంచు మూడు పాయింట్ల ఆధిక్యంలో ఉంది గురువారం మేనేజర్ ఎంజో మారెస్కాతో విడిపోయిన చెల్సియా జట్టు మరియు వచ్చే సీజన్ ఛాంపియన్స్ లీగ్లో స్థానం కోసం మాంచెస్టర్ యునైటెడ్ మధ్య పోరాటం కొనసాగుతోంది.టోటెన్హామ్ను 'బోరింగ్' చేస్తోంది74 సంవత్సరాలలో మొదటిసారిగా అతను తిరిగి అగ్రస్థానంలోకి వచ్చిన మరియు ప్రీమియర్ లీగ్ దళంగా స్థిరపడిన క్లబ్లో ఫ్రాంక్కు హీరో స్వాగతం లభించింది.టోటెన్హామ్లో ప్రభావం చూపడం డేన్ జట్టుకు అంత కష్టంగా అనిపించలేదు మరియు వారు దాడి స్ఫూర్తి లేకుండా మరొక ప్రదర్శనను అందించారు.చివరి దశలో సందర్శించే స్పర్స్ అభిమానులు "బోరింగ్, బోరింగ్ టోటెన్హామ్" అని నినాదాలు చేయగా, పూర్తి సమయం విజిల్ తర్వాత ఫ్రాంక్ను తిట్టారు."ఖచ్చితంగా, మేము తగినంతగా స ృష్టించము" అని ఫ్రాంక్ అంగీకరించాడు. మేము దానిపై నిరంతరం పని చేయాలి."ప్రతిష్టంభన రెండు జట్లను ఇప్పటికీ ఒక పాయింట్తో వేరు చేస్తుంది, బ్రెంట్ఫోర్డ్ తొమ్మిదవ స్థానంలో మరియు స్పర్స్ 12వ స్థానంలో ఉన్నారు.

ఫుల్హామ్ తో జరిగిన 1-1 డ్రా తర్వాత తన క్షీణించిన జట్టు "మనుగడ మోడ్"లో ఉందని క్రిస్టల్ ప్యాలెస్ బాస్ ఆలివర్ గ్లాస్నర్ అన్నారు. వారి విజయరహిత పరుగులను ఆరు ఆటలకు పెంచింది.జీన్-ఫిలిప్ మాటేటా ఎనిమిది ఆటలలో చేసిన మొదటి గోల్ ప్యాలెస్ కు స్కోరింగ్ ను ప్రారంభించింది, కానీ ఫుల్హామ్ కెప్టెన్ టామ్ కైర్నీ చేసిన చక్కటి గోల్ సందర్శకులకు ఒక పాయింట్ ను కాపాడింది.

# 45లోనూ వీనస్ రికార్డు




ఆధునిక టెన్నిస్ చరిత్రలోనే అత్యంత అద్భుతమైన పునరాగమనాలలో ఒకటిగా, వీనస్ విలియమ్స్ జనవరిలో ఆస్ట్రేలియన్ ఓపెన్కు తిరిగి రానుంది. ఆమెకు ఈ టోర్నమెంట్కు వైల్డ్-కార్డ్ ఎంట్రీ లభించింది. ఏడుసార్లు గ్రాండ్స్లామ్ సింగిల్స్ ఛాంపియన్ అయిన ఆమె, జనవరి 18న మెల్బోర్న్లో ప్రారంభమయ్యే ఈ పోటీలో పాల్గొంటుంది. డెన్మార్క్లో జన్మించిన మోడల్ మరియు నటుడు ఆండ్రియా ప్రెటీతో ఆమె వివాహం జరిగిన కొద్ది రోజులకే, ఐదేళ్ల విరామం తర్వాత ఈ ఈవెంట్కు ఆమె తిరిగి రావడం ఇది.ఆమె పునరాగమనం మరింత ప్రత్యేకంగా నిలవనుంది, ఎందుకంటే ఆమె రికార్డు పుస్తకాల్లో కూడా తన పేరును లిఖించుకోనుంది. 2015 ఆస్ట్రేలియన్ ఓపెన్లో 44 ఏళ్ల వయస్సులో ఆడిన జపాన్కు చెందిన కిమికో డేట్ నెలకొల్పిన మునుపటి రికార్డును అధిగమించి, ఆస్ట్రేలియన్ ఓపెన్ మెయిన్ డ్రాలో పోటీపడిన అత్యంత వయస్కురాలైన మహిళగా కూడా వీనస్ నిలవనుంది."నేను ఆస్ట్రేలియాకు తిరిగి రావడం పట్ల ఉత్సాహంగా ఉన్నాను మరియు ఆస్ట్రేలియన్ వేసవిలో పోటీపడటానికి ఎదురుచూస్తున్నాను. అక్కడ నాకు చాలా అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి, మరియు నా కెరీర్కు ఎంతో ప్రాముఖ్యతనిచ్చిన ప్రదేశానికి తిరిగి వచ్చే అవకాశం లభించినందుకు నేను క ృతజ్ఞురాలిని," అని ఆమె అన్నారు.45 ఏళ్ల ఈ అమెరికన్ క్రీడాకారిణి 2021 తర్వాత మొదటిసారిగా మెయిన్ డ్రాలో ఆడనుంది, మరియు గత ఐదేళ్లలో ఈ వేదికపై ఆమెకు ఇది మొదటి ప్రదర్శన.1998లో ఆస్ట్రేలియన్ ఓపెన్లో అరంగేట్రం చేసిన తర్వాత, వీనస్ రెండుసార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్ సింగిల్స్ ఫైనల్కు చేరుకుంది. ఆమె 2003లో మరియు మళ్లీ 2017లో తన సోదరి సెరెనా చేతిలో రన్నరప్గా నిలిచింది. ఈ టోర్నమెంట్లో ఆమె 54 విజయాలు మరియు 21 ఓటములను నమోదు చేసుకుంది. ఆమె తన 22వ ఆస్ట్రేలియన్ ఓపెన్ పోటీలో ఆడనుంది.సింగిల్స్ విభాగంలో టైటిల్ ఆమెకు అందకపోయినప్పటికీ, ఆమె మహిళల డబుల్స్లో నాలుగుసార్లు (2001, 2003, 2009, 2010) ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్గా నిలిచింది. ఆమె 1998లో మిక్స్డ్ డబుల్స్ ఈవెంట్లో కూడా ఈ టోర్నమెంట్ను గెలుచుకుంది.వీనస్ ఇప్పటికే క్రీడకు తిరిగి వస్తున్నట్లు సంకేతాలు ఇచ్చింది, న్యూజిలాండ్లోని ఆక్లాండ్లో ఆడనున్నట్లు ప్రకటించింది, అక్కడ ఆమెకు వైల్డ్కార్డ్ కూడా లభించింది. మెల్బోర్న్కు సన్నాహకంగా ఆమె హోబర్ట్ టోర్నమెంట్లో కూడా పాల్గొంది.

సూర్య www.suryaa.com సినిమా

# 2025 టాలీవుడ్ రౌండప్

## – సత్తా చాటిన కొత్త దర్శకులు వీరే

2025వ సంవత్సరం చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో ఇప్పటికే సినిమా ఇండస్ట్రీలో పెను సంచలతే నమోదయ్యాయి. స్టార్ హీరోలు, స్టార్ డైరెక్టర్లను పక్కన పెడితే కొత్త హీరోలు, కొత్త దర్శకులు వాళ్ళ సత్తాని చాటుకున్నారు. ముఖ్యంగా ఫ్రెష్ కథలతో ప్రేక్షకులను అలరించడంలో దర్శకులైతే సూపర్ సక్సెస్ అయ్యారు. ఈ సంవత్సరం తమ సినిమాలతో సత్తా చాటుకున్న దర్శకులు ఎవరో ఒకసారి మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం

**కోర్ట్...** కోర్టు సినిమాతో ఫోక్సో చట్టం అనేది ఒకటి ఉందని అందరికి తెలియజేశారు. ఆ కేసులో ఇరుక్కోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయి అనేది చాలా క్లియర్‌గా తెలియజేసిన దర్శకుడు రామ్ జగదీష్ ప్రస్తుతం నాని బ్యానర్‌లోనే మరో సినిమాని చేయడానికి సిద్ధమయ్యాడు.






**లిటిల్ హార్ట్స్...** బ్యూటిఫుల్ సబ్జెక్టులను ప్రేక్షకులకు అందించి వాళ్ల మెప్పు పొందిన దర్శకుడు సాయి మార్తాండ్‌ఈ సినిమా ప్రతి ఒక్క ప్రేక్షకుడికి కనెక్ట్ అయింది. ముఖ్యంగా కాలేజీ స్టూడెంట్స్ లో అయితే ఒక ప్రభంజనాన్ని సృష్టించింది మొదటి సినిమాతోనే సత్తా చాటుకున్న దర్శకుడిగా సాయి మార్తాండ్ అరుదైన రికార్డుని క్రియేట్ చేశాడు.

**రాజు వెడ్స్ రాంబాయి...**

రాజు వెడ్స్ రాంబాయి సినిమా ఈ సంవత్సరం రిలీజ్ అయి చిన్న సిని మాల్లో పెద్ద విజయం సాధించింది. సాయి కంపాటి దర్శకుడిగా పరిచయం అవుతూ చేసిన ఈ సినిమా ప్రతి ఒక్క ప్రేక్షకుడిని ఎమోషనల్‌గా కట్టిపడేయడమే కాకుండా ఒక ఎవర్ గ్రీన్ లవ్ స్టోరీగా నిలిచిందనే చెప్పాలి.


















**ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో**
ప్రస్తుతం పెళ్లికి ముందు ప్రీ వెడ్డింగ్ షూట్ చేసుకోవడం అనేది ప్యాషన్ అయిపోయింది. అయితే దానివల్ల అతను ఎలా సఫర్ అవుతాడు అనేది ఈ సినిమాలో చాలా క్లియర్ కట్‌గా చూపించారు. రాహుల్ శ్రీనివాస్ ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. తన మొదటి స్టెప్ నే సక్సెస్ ఫుల్ గా వేయడంతో అతను మరిన్ని మంచి మూవీస్ చేయడానికి ఆస్కారం దొరికింది.

**శంభాల..**రీసెంట్ గా రిలీజ్ అయిన శంభాల సినిమా సక్సెస్ ఫుల్ టాక్ ను సపాదించుకుంటూ ముందుకు దూసుకెళ్తోంది. యుగంధర్ ముని కథని చాలా అద్భుతంగా రాసుకొని దాన్ని స్క్రీన్ మీద చాలా పర్ఫెక్ట్ గా ప్రజెంట్ చేశాడు. అందువల్ల అతను దర్శకుడిగా తన సత్తా చాటుకున్నాడనే చెప్పాలి. ఈ దర్శకులందరు మొదటి సినిమాతోనే వాళ్ళ సత్తాని చాటుకోవడం అనేది నిజంగా చాలా గొప్ప విషయమనే చెప్పాలి.





# 'అసుర సంహారం' టీజర్

లెజెండరీ యాక్టర్ తనికెళ్ల భరణి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'అసుర సంహారం'. శ్రీ సాయి ప్రవర్తిక బోయళ్ళ సమర్పణలో, శ్రీసాయితేజో సెల్యూలాయిడ్స్ బ్యానర్‌పై సాయి శ్రీమంత్, శబరిష్ బోయెళ్ళ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కిషోర్ శ్రీకృష్ణ ఈ సిని మాకు కథ, స్క్రీన్ ప్లే, మాటలు అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్స్, సాంగ్ లాంచింగ్ కార్యక్రమం తనికెళ్ల భరణి చేతుల మీదుగా ఘనంగా జరిగింది.



సుమారు 750కి పైగా చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రలతో మెప్పించిన తనికెళ్ల భరణి, ఈ చిత్రంలో ప్రధాన పాత్ర పోషించారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఆసక్తికరమైన 'విలేజ్ క్రైమ్ డ్రామా'గా ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇందులో తనికెళ్ల భరణితో పాటు మిధున ప్రియ మరో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సందర్భంగా తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. అసుర సంహారం అంటే చెడుపై మంచి సాధించిన విజయం. డైరెక్టర్ కిషోర్ శ్రీకృష్ణ మంచి సబ్జెక్టను తెరకెక్కించారు. సినిమా బాగా వచ్చింది. ఈ సిని మాలో ఒక విలేజ్ లో డిటెక్టివ్ పాత్ర పోషింసించాను. ఈ సినిమా నిర్మించడంలో, షూటింగ్ పార్టులో ఎన్. ఆర్.ఐ శబరిష్, మిధున ప్రియ మాకు బాగా సహకరించారు. అని చెప్పారు.

# విదేశాల్లో షూటింగ్ అప్పుడు నిధి



సౌత్ బ్యూటీ నిధి అగర్వాల్ హీరోయిన్ గా వస్తున్న సినిమా ది రాజా సాబ్. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన సినిమాకు మారుతి దర్శకత్వం వహించారు. కామెడీ హార్రర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ మూవీలో నిధి అగర్వాల్ తో పాటూ మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కూడా హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న రాజా సాబ్ ప్రేక్షకుల ముందుకు రానుంది. రాజా సాబ్ ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న నిధి రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసింది. అందులో భాగంగానే మీడియా ముందుకొచ్చి రాజా సాబ్ ను తెగ ప్రమోట్ చేస్తున్నారు నిధి. అయితే ప్రస్తుతం నిధి పేరు టాలీవుడ్ ఇండస్ట్రీలో మార్మోగిపోతుంది. రాజా సాబ్ ప్రమోషన్స్ లో భాగంగా ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న నిధి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడిస్తున్నారు. విదేశాలకు వెళ్లినప్పుడు నేనే వండుకుంటా తాను షూటింగ్ కోసం గ్రీస్ వెళ్లినప్పుడు బ్రేక్‌ఫాస్ట్, డిన్నర్ కోసం సొంత గ్యాస్ సిలిండర్, పాన్, కిరాణా సామాగ్రిని తీసుకెళ్తానని, బయటకు వెళ్లినప్పుడు హెల్తీ ఫుడ్ కావాలంటే ఇవి తప్పవని, అన్నీ తీసుకెళ్లి తానే సొంతంగా వండుకుని బ్రేక్‌ఫాస్ట్, డిన్నర్ హెల్తీగా తింటానని నిధి చెప్పుకొచ్చారు. విదేశాలకు వెళ్లినప్పుడు తాను ఫుడ్ గా బ్రెడ్, అవకాడో, ఎగ్స్ ఎక్కువగా తీసుకుంటానని నిధి తెలిపారు. షూటింగ్ కు ఇబ్బంది రాకూడదనే.. బయటకు వెళ్లినప్పుడు హెల్తీ ఫుడ్ తినకపోతే ఆరోగ్యం పాడవుతుందని, అందుకే ఆరోగ్యంగా ఉండేందుకు తానే మంచి ఫుడ్ ను వండుకుని తింటానని, షూటింగ్ కు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఉండేందుకే తాను ఇలా సెటప్ చేసుకున్నట్టు నిధి చెప్పుకొచ్చారు. అంతేకాదు, ఇది మంచి ఐడియా అని, ఎవరికైనా నచ్చితే ఫాలో అవొచ్చని కూడా ఆమె తెలిపారు. ప్రభాస్ ట్రూ డార్లింగ్ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా ప్రభాస్ గురించి మాట్లాడుతూ, ఆయన ట్రూ డార్లింగ్ అని, చాలా కైండ్, రియల్లీ టాలెంటెడ్ అని, చాలా హంబుల్ మరియు ఎంతో అద్భుతమైన వ్యక్తి అని నిధి చెప్పుకొచ్చారు. ఇక నిధి విషయానికొస్తే ఇస్మార్ట్ శంకర్ మూవీతో బ్లాక్ బస్టర్ అందుకున్న అమ్మడు రీసెంట్ గా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన హరి హర వీరమల్లు సినిమాలో నటించారు. కానీ ఆ సినిమా తనకు నిరాశనే మిగిల్చింది.

# సువర్ణ టెక్స్‌టైల్స్ ఫస్ట్ లుక్




శివకుమార్ రామచంద్రవరపు, డిబోరా డోరిస్ ఫెల్, రాజశేఖర్ అనింగి, విక్రమాదిత్య డాంబర్ ప్రధాన పాత్ర దారులుగా ప్రశాంత్ నామిని రచన దర్శకత్వంలో తెరకెక్కుతున్న సువర్ణ టెక్స్టైల్స్ చిత్రం ఫస్ట్ లుక్ విడుదల అయింది. యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఎ.వై.వి.ప్రొడక్షన్స్, సనాతన క్రియేషన్స్ బ్యానర్స్ పై నిర్మాత అనిల్ ఈరుగుదిండ్ల నిర్మిస్తున్నారు. త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. రెండు షెడ్యూల్లలో షూటింగ్ కంప్లీట్ చేసి... ఆగస్టులో సినిమాని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు నిర్మాత అనిల్ తెలిపారు. ఫస్ట్ లుక్ కి యూత్ లో మంచి ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఇందులో యూత్ కి నచ్చే కొంత అడల్ట్ కంటెంట్ కి కామెడీని కూడా జోడించి చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అన్నారు.

## తెలుగులో యాక్షన్ థ్రిల్లర్ ది టాస్క్

డ్రామా, యాక్షన్ థ్రిల్లర్ ఇతివృత్తంతో కన్నడంలో రూపొందిన ది టాస్క్ చిత్రం అక్కడ ఘన విజయం సాధించింది. ఇప్పుడు అదే పేరుతో ఈ చిత్రం తెలుగులో రానుంది. జయసూర్య ఆర్.ఆజాద్, సాగర్ రామ్, శ్రీలక్ష్మి, రఘు శివమొగ్గ ప్రధాన పాత్రధారులు. రఘు శివమొగ్గ దర్శకత్వం వహించారు, కన్నడంలో ఇటీవలనే విడుదలై... అక్కడ విశేష ప్రేక్షకాదరణను చూరగొన్న ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకులు ముత్యాల సుబ్బయ్య తనయుడు ముత్యాల అనంత కిశోర్ తెలుగులో విడుదల చేయనున్నారు. గతంలో తల్లి మనసు వంటి చక్కటి ఫ్యామిలీ కథా చిత్రం




ద్వారా అభిరుచి గల నిర్మాతగా ముత్యాల అనంత కిశోర్ పేరు తెచ్చుకున్నారు. యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ చిత్రంలో అంతా కొత్త వారు నటించారని, తెలుగు ప్రేక్షకులకు కూడా ఈ చిత్రం ఎంతగానో నచ్చుతుందన్న అభిప్రాయాన్ని ముత్యాల అనంత కిశోర్ వ్యక్తంచేశారు. మిగతా వివరాలను త్వరలో అందజేస్తామని ఆయన తెలిపారు.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**